జైత్ర
మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్

PRGI NO: APTEL/26/A7657

జ్యోతి
# శ్వేత
JYYOTHI SHWETHA
దినపత్రిక

విజయవాడ, హైదరాబాద్ ॥ సంపుటి:1 ॥ సంచిక: 9 ॥ గురువారం ॥ 24-9-2026 ॥ పేజీలు: 8 ॥ వెల 3/-



24 సెప్టెంబర్ 2026 - గురువారం శ్రీ పరాభవ నామ సంవత్సరం దక్షిణాయనం - వర్ష ఋతువు భాద్రపద మాసం - శుక్లపక్షం సూర్యోదయం - ఉ. 6:08 సూర్యాస్తమయం - సా. 6:07 తిథి త్రయోదశి రా. 11:14 వరకు తరువాత చతుర్దశి సంస్కృత వారం బృహస్పతి వాసరః నక్షత్రం ధనిష్ఠ ఉ. 10:23 వరకు తరువాత శతభిష యోగం ధృతి మ. 3:47 వరకు కరణం కౌలవ ఉ. 11:06 వరకు తైతుల రా. 11:14 వరకు వర్జ్యం సా. 6:01 నుండి రా. 7:40 వరకు దుర్ముహూర్తం ఉ. 10:08 నుండి ఉ. 10:56 వరకు మ. 2:55 నుండి మ. 3:43 వరకు రాహుకాలం మ. 1:37 నుండి మ. 3:07 వరకు యమగండం ఉ. 6:08 నుండి ఉ. 7:38 వరకు గుళికాకాలం ఉ. 9:08 నుండి ఉ. 10:38 వరకు బ్రహ్మముహూర్తం తె. 4:32 నుండి తె. 5:20 వరకు అమృత ఘడియలు తె. 3:55 నుండి తె. 5:34 వరకు అభిజిత్ ముహూర్తం ఉ. 11:44 నుండి మ. 12:32 వరకు గమనిక: "౦" అనగా మరుసటి రోజున










యూకే లో శ్వేత డైరెక్టర్ ఫ్యామిలీతో మరియు స్నేహితులతో జరుపుకున్న వినాయక మహోత్సవం

## పశ్చిమ బెంగాల్‌లో ముదిరిన వివాదం

ఓటర్ల జాబితాపై రాజకీయ దుమారం

ఎన్నికల సంఘంపై ప్రతిపక్ష విమర్శలు

సర్ ప్రక్రియపై ఆరోపణల వెల్లువ

కొత్త రాజకీయ సమరానికి తెర



కోల్‌కతా, సెప్టెంబర్ 23: పశ్చిమ బెంగాల్‌లో ప్రత్యేక సమగ్ర ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియకు సంబంధించిన వివాదం మరింత తీవ్రరూపం దాల్చింది. ఓటర్ల పేర్ల చేర్పు, తొలగింపు వంటి అంశాలపై ఎన్నికల సంఘం కమిషనర్ల మధ్య విభేదాలు ఉన్నాయన్న వార్తలు వెలుగులోకి రావడంతో రాజకీయ వర్గాల్లో చర్చలు వేడెక్కాయి. ఈ నేపథ్యంలో అధికార -2 వ పేజీలో..





# 4 కొత్త పోలీస్ కమిషనరేట్లకు ఆమోదం

ముఖ్యమంత్రి చంద్రబాబు అధ్యక్షతన జరిగిన రాష్ట్ర మంత్రివర్గ సమావేశంలో పలు కీలక నిర్ణయాలకు ఆమోదం లభించింది. రాష్ట్రంలో కొత్తగా నాలుగు పోలీస్ కమిషనరేట్లను ఏర్పాటు చేయాలని కేబినెట్ నిర్ణయించింది. రాజమహేంద్రవరం, గుంటూరు, తిరుపతి, కర్నూలు కేంద్రాలుగా ఈ కమిషనరేట్లు ఏర్పాటు కానున్నాయి. సమావేశంలో 60కి పైగా అంశాలపై చర్చించి కీలక నిర్ణయాలు తీసుకున్నారు.

### కేబినెట్‌లో 60కిపైగా కీలక నిర్ణయాలు

### అమరావతి అభివృద్ధికి వేల కోట్ల నిధులు

### పారిశ్రామిక పెట్టుబడులకు గ్రీన్‌సిగ్నల్

అమరావతి, సెప్టెంబర్ 23: ముఖ్యమంత్రి చంద్రబాబు అధ్యక్షతన జరిగిన రాష్ట్ర మంత్రివర్గ సమావేశంలో పలు కీలక నిర్ణయాలకు ఆమోదం లభించింది. రాష్ట్రంలో కొత్తగా నాలుగు పోలీస్ కమిషనరేట్లను ఏర్పాటు చేయాలని కేబినెట్ నిర్ణయించింది. రాజమహేంద్రవరం, గుంటూరు, తిరుపతి, కర్నూలు కేంద్రాలుగా ఈ కమిషనరేట్లు ఏర్పాటు కానున్నాయి. సమావేశంలో 60కి పైగా అంశాలపై చర్చించి కీలక నిర్ణయాలు తీసుకున్నారు. రాజధాని అమరావతి అభివృద్ధికి భారీగా నిధులు కేటాయించేందుకు మంత్రివర్గం అంగీకారం తెలిపింది. అమరావతి పరిధిలోని గ్రామాల్లో మౌలిక తరువాయి 2 వ పేజీలో...

## తుఫాను తీరం దాటే వరకు అలసత్వం వద్దు

అధికారులు రక్షణ చర్యలకు సిద్ధంగా ఉండాలి

బిరెడ్ అలర్ట్ తొలగించే వరకు చేపల వేటకు వెళ్ళవద్దు

కొండపల్లి శ్రీనివాస్ పిలుపు



విజయనగరం, సెప్టెంబర్ 23: తుఫాను తీరం దాటే వరకు జిల్లా ప్రజలంతా అలసత్వం లేకుండా అధికారుల సూచనలు పాటించాలని రాష్ట్ర సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పరిశ్రమలు, గ్రామీణ పేదరిక నిర్మూలన, ప్రవాసాంధ్రుల సాధికారత సంబంధాల శాఖ మంత్రి కొండపల్లి శ్రీనివాస్ ఒక ప్రకటనలో తెలిపారు. బంగాళాఖాతంలో -2 వ పేజీలో...



## పల్లె ప్రజలకు ఆయుర్వేదం చేరాలి

కార్యక్రమాన్ని ప్రారంభించిన సీతక్క

ఆయుర్వేద వైద్య సేవలను పల్లె ప్రజలకు మరింత చేరువ చేయాల్సిన అవసరం ఉందని మంత్రి సీతక్క అన్నారు. 11వ జాతీయ ఆయుర్వేద దినోత్సవం సందర్భంగా బుధవారం ములుగు ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో ఏర్పాటు చేసిన ఉచిత ఆరోగ్య శిబిరాన్ని జిల్లా కలెక్టర్‌తో కలిసి ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయుర్వేద వైద్య విధానం ప్రాముఖ్యతను ప్రజలకు వివరించారు. -2వ పేజీలో




## ఈ నెల 30న పేదలకు పట్టాభిషేకం..

గౌరవ సీఎం చేతుల మీదుగా పండగ వాతావరణంలో పట్టాల పంపిణీ

తొలిదశలో 24,042 మంది లబ్ధిదారులకు పట్టాలు

అన్ని హక్కులతో ప్రజల దశాబ్దాల కల నెరవేరుతున్న శుభవేళ

ఎంపీ కేశినేని శివనాథ్, ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్‌రావు, కలెక్టర్ డా. జి.లక్ష్మీశ

పేదల ఆత్మగౌరవాన్ని కాపాడటం, ప్రతి పేద కుటుంబానికి శాశ్వత చిరునామా, పూర్తి హక్కులతో కూడిన ఆస్తి భద్రత కల్పించడమే లక్ష్యంగా ఈ నెల 30న విజయవాడలో గౌరవ ముఖ్యమంత్రి చేతులుమీదుగా పండగ వాతావరణంలో పట్టాల పంపిణీ జరగనుందని ఎంపీ కేశినేని శివనాథ్ (చిన్ని) తెలిపారు. తొలిదశలో జిల్లా వ్యాప్తంగా 24,042 మంది లబ్ధిదారులకు రూ. 23,213 కోట్ల మార్కెట్ విలువ కలిగిన ఆస్తి క్రమబద్ధీకరణ ద్వారా పేదల చేతికి అందుతుందని పేర్కొన్నారు. 2

## ఉత్తరాంధ్రలో భారీ వర్షాల హెచ్చరిక

విశాఖ-గోపాల్‌పూర్ మధ్య తీరం దాటే అవకాశం

మత్స్యకారులు సముద్రంలోకి వెళ్లొద్దని సూచన

అధికార యంత్రాంగం అప్రమత్తం



విశాఖపట్నం, సెప్టెంబర్ 23: బంగాళాఖాతంలో ఏర్పడిన తీవ్ర వాయుగుండం ఉత్తరాంధ్ర తీరం వైపు వేగంగా దూసుకొస్తోంది. పశ్చిమ మధ్య, వాయవ్య బంగాళాఖాతంలో కేంద్రీకృతమైన ఈ వ్యవస్థ రాగల కొన్ని గంటల్లో తీరాన్ని తాకే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరించింది. బుధవారం రాత్రి ఉత్తరాంధ్ర-దక్షిణ ఒడిశా మధ్య తీరం దాటే అవకాశాలు ఉన్నట్లు అధికారులు వెల్లడించారు. ప్రస్తుతం తీవ్ర తరువాయి 2 వ పేజీలో...



## డీఎస్సీ అక్రమాలపై గవర్నర్‌కు జగన్ ఫిర్యాదు

సీబీఐ విచారణ జరిపించాలని వినతి

విద్యాశాఖ మంత్రి రాజీనామా డిమాండ్

విజయవాడ, సెప్టెంబర్ 23: డీఎస్సీ-2025 నియామక ప్రక్రియలో అక్రమాలు జరిగాయని ఆరోపిస్తూ మాజీ ముఖ్యమంత్రి, వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్‌ను కలిసి ఫిర్యాదు చేశారు. విజయవాడలోని లోక్‌భవన్‌లో గవర్నర్‌తో భేటీ అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ డీఎస్సీ తరువాయి 2 వ పేజీలో...

# నేటి రాశి ఫలాలు

**మేషం:** ఆధ్యాత్మిక చింతన పెరుగుతుంది. చేపట్టిన పనులు వాయిదా పడతాయి. బంధువర్గంతో స్వల్ప వివాదాలు ఉంటాయి. వృత్తి, వ్యాపారాలు మందకొడిగా సాగుతాయి. ఆరోగ్య సమస్యలు భాదిస్తాయి. ఇంటాబయట ఊహించని సమస్యలు కలుగుతాయి.

**వృషభం:** నిరుద్యోగుల యత్నాలు సఫలమౌతాయి. మిత్రులతో విందువినోద కార్యక్రమాల్లో పాల్గొంటారు. కుటుంబ సభ్యుల నుండి శుభవార్తలు అందుతాయి. వృత్తి, వ్యాపారాలు మరింత అనుకూలంగా సాగుతాయి. నూతన వాహనం కొనుగోలు చేస్తారు. ఆకస్మిక ధన వస్తు లాభాలు పొందుతారు.

**మిధునం:** చేపట్టిన పనులు నత్తనడకన సాగుతాయి. ఆధ్యాత్మిక చింతన పెరుగుతుంది. కుటుంబ సభ్యులతో ఒక వ్యవహారంలో మాటపట్టింపులు తప్పవు. నిరుద్యోగులకు శ్రమ తప్ప ఫలితం కనిపించదు. వృత్తి ఉద్యోగాలు నిరుత్సాహపరుస్తాయి. ఆదాయానికి మించి ఖర్చులు పెరుగుతాయి.

**కర్కాటకం:** వృత్తి, వ్యాపారాలు సంతృప్తికరంగా సాగుతాయి. కుటుంబంలో శుభకార్యాలు నిర్వహిస్తారు. స్థిరాస్తి వివాదాలు పరిష్కార దిశగా సాగుతాయి. సమాజంలో ప్రముఖులతో పరిచయాలు విస్తృతమవుతాయి. నూతన వాహన యోగం ఉన్నది. ఉద్యోగమున అధికారులతో చర్చలు ఫలిస్తాయి.

**సింహం:** వ్యాపార, ఉద్యోగాలలో కొంత గందరగోళ పరిస్థితులు ఉంటాయి. ప్రయాణాలు వాయిదా పడతాయి. ముఖ్యమైన వ్యవహారాలలో కొద్దిపాటి ఆటంకాలు తప్పవు. ఆర్థిక ఇబ్బందులు కొంత చికాకు పరుస్తాయి. కుటుంబ సభ్యులతో ఊహించని వివాదాలు కలుగుతాయి. చిన్నపాటి ఆరోగ్య సమస్యలు బాధిస్తాయి.

**కన్య:** కుటుంబ సభ్యులతో దైవదర్శనాలు చేసుకుంటారు. నూతనోత్సాహంతో కొన్ని పనులు పూర్తిచేస్తారు. వృత్తి, వ్యాపారాలు సజావుగా సాగుతాయి. నూతన గృహ వాహన యోగం ఉన్నది. సమాజంలో విశేషమైన ఆదరణ పెరుగుతుంది. ప్రముఖులతో పరిచయాలు ఉత్సాహన్నిస్తాయి.

**తుల:** వ్యాపార, ఉద్యోగాలలో అనుకూల వాతావరణం ఉంటుంది. దూర ప్రయాణాలలో నూతన పరిచయాలు కలుగుతాయి. స్థిరాస్తి క్రయవిక్రయాలలో నూతన లాభాలు అందుకుంటారు. రాజకీయ ప్రముఖుల నుండి సమావేశాలలో ఆహ్వానాలు అందుతాయి. చిన్ననాటి మిత్రులతో సఖ్యతగా వ్యవహరిస్తారు.

**వృశ్చికం:** ఆధ్యాత్మిక సేవా కార్యక్రమాలలో పాల్గొంటారు. ఉద్యోగాలలో అధికారుల నుండి ఊహించని ఇబ్బందులు ఎదురవుతాయి. చేపట్టిన పనులు మందగిస్తాయి. ఆర్థిక పరిస్థితి అంతంత మాత్రంగా ఉంటుంది. ఉద్యోగయత్నాలు నత్తనడకన సాగుతాయి. వ్యాపారాలు సామాన్యంగా ఉంటాయి.

**ధనస్సు:** వృత్తి, వ్యాపారాలలో స్థానచలన సూచనలు ఉన్నవి. చేపట్టిన పనులలో శ్రమకు తగిన ఫలితం కనిపించదు. స్వల్ప అనారోగ్య సమస్యలు బాధిస్తాయి. నిరుద్యోగ ప్రయత్నాలు కలసిరావు. సోదరులతో ఆస్తి విషయంలో స్వల్ప వివాదాలు ఉంటాయి. ఆలయ సందర్శనం చేసుకుంటారు.

**మకరం:** వ్యాపారాలలో విస్తరణ ప్రయత్నాలు ఫలిస్తాయి. సంఘంలో పేరు కలిగిన వ్యక్తులతో పరిచయాలు పెరుగుతాయి. ఉద్యోగాలలో పదోన్నతులు పెరుగుతాయి. విద్యార్థుల కష్టం ఫలిస్తుంది. స్థిరాస్తి కొనుగోలు ప్రయత్నాలు అనుకూలిస్తాయి. చిన్ననాటి మిత్రులను కలుసుకుంటారు.

**కుంభం:** వ్యాపార, ఉద్యోగాలలో సమస్యలు తొలగుతాయి. చాలాకాలంగా పూర్తికాని పనులు పూర్తి చేస్తారు. చిన్ననాటి మిత్రులతో విందువినోద కార్యక్రమాల్లో పాల్గొంటారు. దూరపు బంధువుల నుండి విలువైన సమాచారం సేకరిస్తారు. సంతాన విద్య ఉద్యోగ విషయంలో శుభవార్తలు అందుతాయి.

**మీనం:** పుణ్యక్షేత్రాలు సందర్శిస్తారు. ముఖ్యమైన పనులు మందకొడిగా సాగుతాయి. ఉద్యోగాలలో సహోద్యోగులతో మాటపట్టింపులు ఉంటాయి. అనారోగ్య సమస్యలు బాధిస్తాయి. వృథా ఖర్చుల విషయంలో పునరాలోచన చేయడం మంచిది. వృత్తి వ్యాపారాల్లో శ్రమ తప్ప ఫలితం కనిపించదు.








# ఈ నెల 30న పేదలకు పట్టాభిషేకం..

బుధవారం కలెక్టరేట్ శ్రీ ఏవీఎస్ రెడ్డి హాల్‌లో ఎంపీ కేశినేని శివనాథ్.. శాసనసభ్యులు గద్దె రామ్మోహన్‌రావు, జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ, జాయిం ట్ కలెక్టర్ ఎస్.ఇలక్కియతో కలిసి మీడియా సమావేశం నిర్వహించారు. ఈ నెల 30వ తేదీన జరిగే కార్యక్ర మానికి సంబంధించిన వివరాలను వెల్లడించారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ ఇది ప్రజల ప్రభుత్వ మని.. పేదల క్షేమం, సంక్షేమం లక్ష్యంగా పనిచేస్తోందన్నారు. 1970, 1980ల్లో, తదుపరి సంవత్సరాలలో జారీచేసిన ఎన్‌టీఆర్ పట్టాలు, ఇతర పట్టాలకు సంబంధించి 12,710 మంది లబ్ధిదారులకు జీవోఎంఎస్ నెం.306 ద్వారా మేలు జరుగుతుందన్నారు. అదేవిధంగా ప్రభుత్వ భూముల్లో ఉంటున్న 2,586 మంది లబ్ధిదారుల కేసులను జీవోఎంఎస్ నెం.30 ద్వారా పరిష్కరించి, క్రమబద్ధీకరించడం జరిగిందన్నారు. 8,746 మంది ప్రొహిబిషన్ ఆఫ్ ట్రాన్స్‌ఫర్స్ (పీవోటీ) ఉల్లంఘనదారుల సమస్య కూడా పరిష్కారమైందన్నారు. ఇలా ఎన్.టి.ఆర్. జిల్లా పరిధిలోని విజయవాడ పశ్చిమ, విజయవాడ తూర్పు, విజయవాడ మధ్య, గన్నవరం, మైలవరం, నందిగామ, జగ్గయ్యపేట, తిరువూరు నియోజకవర్గాల పరిధిలో 24,042 మంది లబ్ధిదారులకు చెందిన 616.56 ఎకరాల (దాదాపు 29,84,145 చదరపు గజాలు) భూమికి సంబంధించి ప్రైవేటు ఆస్తికి సమానంగా అన్ని హక్కులతో పట్టాల పంపిణీ జరుగుతుందన్నారు. ఇందుకు గౌరవ ముఖ్యమంత్రికి ప్రజల తరపున ధన్యవాదాలు తెలియజేస్తున్నట్లు తెలిపారు. విజయవాడ ప్రజల దశాబ్దాల కల నెరవేరుతోందని.. రెండో దశలోనూ మిగిలిన వారి సమస్యలు పరిష్కారమవుతాయని, అందరికీ న్యాయం జరుగుతుందని వివరించారు. సమష్టి కృషి, పటిష్ట సమన్వయం కారణంగా ఇది సాధ్యమైందని ఎంపీ కేశినేని శివనాథ్ అన్నారు. ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్‌రావు మాట్లాడుతూ.. వివిధ సమావేశాల్లో చర్చించి, సమస్య పరిష్కారానికి కృషిచేయడం జరిగిందని, దశాబ్దాలుగా జఠిలంగా ఉన్న సమస్యను పరిష్కరించి, పేదలకు భరోసా కల్పించినందుకు గౌరవ సీఎం, గౌరవ డిప్యూటీ సీఎంలకు ధన్యవాదాలు తెలియజేస్తున్నట్లు తెలిపారు. ఇంకా ఏవైనా ఉంటే వాటిని కూడా పరిశీలించి క్రమబద్ధీకరించడం జరుగుతుందన్నారు. జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ మాట్లాడుతూ.. ప్రభుత్వ మార్గదర్శకా లకు అనుగుణంగా అధికారులు సమష్టిగా కృషిచేసి పట్టాల పంపిణీకి సన్నద్ధమైనట్లు పేర్కొ న్నారు. ప్రభుత్వ ఉత్తర్వులు, నియమనిబం ధనల ను అనుసరించి పట్టాలు అందించనున్నట్లు వెల్లడించారు.

# 4 కొత్త పోలీస్ కమిషనరేట్లకు ఆమోదం

మొదటి పేజీ తరువాయి

సదుపాయాల అభివృద్ధి పనులకు రూ.1,548.98 కోట్ల పరిపాలనా అనుమతిని మంజూరు చేసింది. అదనంగా నీటి సరఫరా, మురుగునీటి వ్యవస్థ, వర్షపు నీటి కాలువలు, రహదారులు, వీధి దీపాల పనుల కోసం రూ.644.98 కోట్లను కేటాయించేందుకు ఆమోదం తెలిపింది. అసెంబ్లీ భవన నిర్మాణంలో భాగంగా స్పైర్, రూఫ్, లిఫ్ట్‌ల నిర్మాణానికి రూ.661 కోట్ల నిధులకు కూడా అనుమతి ఇచ్చింది. ల్యాండ్ పూలింగ్ పథకంలో భూములు ఇచ్చిన రైతులకు సంబంధించిన నిబంధనల్లో మార్పులకు కేబినెట్ ఆమోదం తెలిపింది. ఒక ఎకరం కంటే తక్కువ భూమి ఇచ్చిన అర్హులైన రైతులకు కనీస యాన్యుటీ చెల్లించేలా నిర్ణయం తీసుకుంది. ఇప్పటికే 1,304



మంది రైతులకు చెల్లించిన యాన్యుటీ మొత్తాన్ని కూడా ఆమోదించింది. పారిశ్రామిక రంగంలో భారీ పెట్టుబడులను ఆకర్షించే దిశగా పలు ప్రాజెక్టులకు ప్రోత్సాహకాలు మంజూరు చేసింది. మై హోమ్ ఇండస్ట్రీస్ గ్రీన్‌ఫీల్డ్ సిమెంట్ యూనిట్, క్యాటర్‌పిల్లర్ ఇండియా ప్రాజెక్టు, ఎల్‌జీ ఎలక్ట్రానిక్స్ విస్తరణ కార్యక్రమాలకు అనుమతులు ఇచ్చింది. కుప్పం పరిధిలో పలు పరిశ్రమలకు భూకేటాయింపులకు కూడా ఆమోదం తెలిపింది. ఐటీ, క్వాంటమ్ కంప్యూటింగ్ రంగాల్లో పెట్టుబడులను ప్రోత్సహించేందుకు ప్రత్యేక చర్యలకు గ్రీన్‌సిగ్నల్ ఇచ్చింది.విద్యుత్ రంగంలో సోలార్, విండ్, హైబ్రిడ్ విద్యుత్ ప్రాజెక్టులతో పాటు 1,344 మెగావాట్ల పంప్డ్ స్టోరేజ్ ప్రాజెక్టులు, 500 మెగావాట్ల శక్తి నిల్వ సామర్థ్యాల ఏర్పాటుకు అనుమతులు మంజూరు చేసింది. పర్యాటక రంగంలో అమరావతి, కడప, రేణిగుంట ప్రాంతాల్లో హోటల్ ప్రాజెక్టులకు ప్రోత్సాహకాలు ఇవ్వాలని నిర్ణయించింది. ఆహార ప్రాసెసింగ్, టెక్స్‌టైల్స్, స్టీల్, సిమెంట్, పారిశ్రామిక పార్కులకు సంబంధించిన ప్రతిపాదనలకు కూడా ఆమోదం తెలిపింది. అదనంగా న్యాయాధికారుల పదవీ విరమణ వయస్సును 61 నుంచి 62 ఏళ్లకు పెంచడం, సామాజిక మాధ్యమ ప్రభావశీలుల విధానం, ప్రభుత్వ భూముల కేటాయింపులు, ఎక్సైజ్ విధానం, వార్డు సచివాలయ ఉద్యోగులకు పదోన్నతి అవకాశాల కల్పన వంటి అంశాలపై కూడా కేబినెట్ నిర్ణయాలు తీసుకుంది.

# డీఎస్సీ అక్రమాలపై గవర్నర్‌కు జగన్ ఫిర్యాదు

మొదటి పేజీ తరువాయి

వ్యవహారంపై సీబీఐ విచారణ జరిపించాలని కోరినట్లు వెల్లడించారు. అలాగే శాప్ కార్యాలయం వద్ద వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలపై జరిగిన దాడికి సంబంధించిన ఆధారాలను కూడా గవర్నర్‌కు సమర్పించినట్లు తెలిపారు.

డీఎస్సీ నియామకాల్లో జరిగినట్లు తాము పేర్కొంటున్న అక్రమాలను గవర్నర్ దృష్టికి తీసుకెళ్లామని జగన్ చెప్పారు. ప్రశ్నపత్రాల తయారీ, పరీక్ష నిర్వహణ వంటి కీలక బాధ్యతలను ఒకే అధికారికి అప్పగించడం ద్వారా వ్యవస్థలో లోపాలు ఏర్పడ్డాయని ఆరోపించారు. పరీక్షల నిర్వహణలో పారదర్శకత లోపించిందని, కొన్ని నియామకాల విషయంలో అభ్యర్థులకు అన్యాయం జరిగిందని పేర్కొన్నారు. ఈ అంశాలన్నింటిపై స్వతంత్ర దర్యాప్తు అవసరమని అభిప్రాయపడ్డారు. క్రీడా కోటా నియామకాల విషయంలో కూడా అనేక సందేహాలు ఉన్నాయని జగన్ ఆరోపించారు. నియామకాల కోసం జారీ చేసిన ప్రభుత్వ ఉత్తర్వులు, వాటి అమలు విధానం, ఉద్యోగాల కేటాయింపులపై సమగ్ర విచారణ జరగాలని డిమాండ్ చేశారు. కొన్ని క్రీడా ధ్రువపత్రాల ప్రామాణికతపై కూడా అనుమానాలు ఉన్నాయని పేర్కొంటూ సంబంధిత అంశాలను గవర్నర్‌కు వివరించినట్లు తెలిపారు.

శాప్ కార్యాలయం వద్ద జరిగిన ఘటనపై కూడా జగన్ స్పందించారు. శాంతియుత నిరసన కార్యక్రమానికి ముందస్తు సమాచారం ఇచ్చినా తమ పార్టీ నాయకులు, కార్యకర్తలపై దాడులు జరిగాయని ఆరోపించారు. ఈ ఘటనకు సంబంధించిన ఫోటోలు, ఇతర ఆధారాలను గవర్నర్‌కు అందజేసినట్లు తెలిపారు. తమ పార్టీ నాయకులపై హత్యాయత్నం, ఇతర కేసులు నమోదు చేయడాన్ని కూడా ఆయన విమర్శించారు.

ప్రజాస్వామ్యంలో ప్రశ్నించే హక్కు ప్రతి ఒక్కరికీ ఉందని జగన్ పేర్కొన్నారు. నిరుద్యోగ యువత భవిష్యత్తుకు సంబంధించిన అంశాల్లో పారదర్శకత అవసరమని, డీఎస్సీ నియామకాలపై ఉన్న అనుమానాలను నివృత్తి చేయడానికి సీబీఐ దర్యాప్తు

# పల్లె ప్రజలకు ఆయుర్వేదం చేరాలి

(మొదటి పేజీ తరువాయి)

ఆయుర్వేదం భారతీయ సంప్రదాయ వైద్య విధానమని, సహజ చికిత్సా విధానాల ద్వారా ప్రజల ఆరోగ్య పరిరక్షణలో కీలక పాత్ర పోషిస్తోందని మంత్రి పేర్కొన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించేందుకు ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపడుతోందని తెలిపారు. ఆరోగ్య పరిరక్షణలో నివారణకు అధిక ప్రాధాన్యం ఇవ్వడం ఆయుర్వేద ప్రత్యేకత అని వివరించారు. ఏటూరునాగారం ఆయుర్వేద ఆసుపత్రి అభివృద్ధికి అవసరమైన చర్యలు తీసుకుంటామని మంత్రి హామీ ఇచ్చారు. ఆసుపత్రిలో మౌలిక సదుపాయాల మెరుగుదలతో పాటు వైద్య సేవల విస్తరణకు కృషి చేస్తామని చెప్పారు. ప్రజలకు మెరుగైన చికిత్స అందేలా అవసరమైన వనరులు కల్పించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. ఉచిత ఆరోగ్య శిబిరంలో పాల్గొన్న వైద్యులు ప్రజలకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించి అవసరమైన వైద్య సలహాలు అందించారు. వివిధ రకాల ఆరోగ్య సమస్యలపై అవగాహన కల్పించడంతో పాటు ఆయుర్వేద చికిత్సా విధానాల గురించి వివరించారు. శిబిరానికి పెద్ద సంఖ్యలో ప్రజలు హాజరై సేవలను వినియోగించుకున్నారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజలు ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో అందుబాటులో ఉన్న వైద్య సేవలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఆరోగ్య శిబిరాలు ప్రజల్లో ఆరోగ్య చైతన్యం పెంపొందించడంలో ముఖ్య పాత్ర పోషిస్తున్నాయని పేర్కొన్నారు. జాతీయ ఆయుర్వేద దినోత్సవం సందర్భంగా నిర్వహించిన ఈ కార్యక్రమం ద్వారా సంప్రదాయ వైద్య విధానాలపై ప్రజల్లో మరింత అవగాహన పెరిగిందని అధికారులు తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో ఆయుర్వేద సేవలను విస్తరించేందుకు ప్రభుత్వం చేపడుతున్న చర్యలు ప్రజలకు మరింత ప్రయోజనం చేకూరుస్తాయని ఆశాభావం వ్యక్తం చేశారు.

# ఉత్తరాంధ్రలో భారీ వర్షాల హెచ్చరిక

మొదటి పేజీ తరువాయి

వాయుగుండం గత ఆరు గంటలుగా గంటకు సుమారు 5 కిలోమీటర్ల వేగంతో పశ్చిమ దిశగా కదులుతోంది. ఇది కళింగపట్నానికి ఆగ్నేయంగా సుమారు 50 కిలోమీటర్లు, విశాఖపట్నానికి 120 కిలోమీటర్లు, ఒడిశాలోని గోపాల్‌పూర్‌కు 150 కిలోమీటర్ల దూరంలో కేంద్రీకృతమై ఉన్నట్లు అధికారులు తెలిపారు. పూరీకి సుమారు 250 కిలోమీటర్ల దూరంలో ఉన్నట్లు పేర్కొన్నారు.

వాతావరణ శాఖ అంచనాల ప్రకారం ఈ వ్యవస్థ పశ్చిమ-వాయవ్య దిశగా ప్రయాణించి రాత్రి 8:30 గంటల నుంచి 11:30 గంటల మధ్య విశాఖపట్నం-గోపాల్‌పూర్ మధ్య తీరం దాటే అవకాశం ఉంది. ముఖ్యంగా కళింగపట్నం సమీపంలో భూభాగాన్ని తాకే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని అధికారులు స్పష్టం చేశారు. తీరం దాటే సమయంలో కూడా ఇది తీవ్ర వాయుగుండంగానే కొనసాగవచ్చని తెలిపారు. ఈ ప్రభావంతో ఉత్తరాంధ్ర జిల్లాలు, దక్షిణ ఒడిశా తీర ప్రాంతాల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని హెచ్చరించారు. పలు ప్రాంతాల్లో బలమైన ఈదురు గాలులు వీచే అవకాశముండటంతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. లోతట్టు ప్రాంతాల్లో నీటి నిల్వలు, చెట్లు కూలే ప్రమాదం ఉండటంతో జాగ్రత్తలు తీసుకోవాలని పేర్కొన్నారు.

సముద్రం అల్లకల్లోలంగా మారే అవకాశం ఉన్నందున మత్స్యకారులు సముద్రంలోకి వెళ్లరాదని వాతావరణ శాఖ స్పష్టమైన హెచ్చరిక జారీ చేసింది. ఇప్పటికే సముద్రంలో ఉన్నవారు వెంటనే తీరానికి చేరుకోవాలని సూచించింది. తీర ప్రాంత ప్రజలు అధికారుల సూచనలను తప్పనిసరిగా పాటించాలని కోరింది. వాయుగుండం ప్రభావాన్ని ఎదుర్కొనేందుకు జిల్లా యంత్రాంగం అప్రమత్తమైంది. సహాయక చర్యల కోసం ఎన్డీఆర్ఎఫ్ బృందాలను సిద్ధం చేయడంతో పాటు అత్యవసర సేవలను అందుబాటులో ఉంచారు. పరిస్థితిని నిరంతరం పర్యవేక్షిస్తూ అవసరమైన చర్యలు చేపడుతున్నట్లు అధికారులు తెలిపారు.

# తుఫాను తీరం దాటే వరకు అలసత్వం వద్దు

మొదటి పేజీ తరువాయి

ఏర్పడిన వాయుగుండం కారణంగా గురువారం కూడా ఈదురు గాలులతో పాటు భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందన్నారు. వాతావరణ శాఖ అధికారుల సూచనల మేరకు జిల్లా ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలని అధికారుల ఆదేశాలను తూ.చ తప్పకుండా పాటించాలన్నారు. గత రెండు రోజులుగా జిల్లా అధికారులంతా సమన్వయంతో ముందుకు సాగుతూ మండల అధికారులకు స్పష్టమైన ఆదేశాలు ఇవ్వటంతో ప్రజలకు ఇబ్బందులు లేకుండా చేయగలిగారన్నారు. వాయుగుండం తీరం దాటే సమయంలో భారీ ఈదురుగాలులు వచ్చే అవకాశాలు ఉన్నందున చెట్ల కింద కారు బయట ప్రదేశాలలో ఉండవద్దని మంత్రి కొండపల్లి కోరారు. అత్యవసరమైతేనే ప్రయాణాలు కొనసాగించాలని లేదంటే వాయిదా వేసుకోవటం మంచిదన్నారు. మానవ ప్రాణాలతో పాటు, పశువుల ప్రాణాలను కూడా కాపాడవలసిన బాధ్యత అధికార యంత్రాంగం పై ఉందని తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ గారు, యువ నాయకులు మానవ వనరుల శాఖ మాత్యులు నారా లోకేష్ గారు తుఫాను ప్రభావం పై గంట గంటకు అధికారుల నుండి నివేదికలను తీసుకుని రక్షణ చర్యల కోసం ఆదేశాలు జారీ చేయడం జరుగుతుందన్నారు. గత రెండు రోజులుగా కురుస్తున్న వర్షాలతో చెరువులు, వాగులు నిండటంతో వరద నీరు రోడ్లపై ప్రవహిస్తున్న కారణంగా కొన్ని రహదారులలో రాకపోకలను నిషేధిస్తూ అధికారుల ప్రమాద హెచ్చరిక సూచనలు ఏర్పాటు చేశారని వాహనదారులు హెచ్చరికలను పాటించాలన్నారు. ముఖ్యంగా చిన్నపిల్లలను వరద ప్రవాహాల వద్దకు తీసుకు వెళ్ళవద్దని, చెరువుల వద్దకు వాగులు వద్దకు వెళ్లకుండా చూడాలని మంత్రి సూచించారు. జ

# శ్వేత సంపాదకీయం

**గురువారం 24-9-2026**

## డిజిటల్ యుగంలో పెరుగుతున్న సవాళ్లు

ప్రస్తుత డిజిటల్ యుగంలో పిల్లల జీవనశైలిలో సాంకేతికత ఒక విడదీయరాని భాగంగా మారింది. చదువు, వినోదం, సమాచార సేకరణ, స్నేహితులతో సంభాషణ వంటి అనేక అవసరాల కోసం పిల్లలు ఇంటర్నెట్‌ను విస్తృతంగా వినియోగిస్తున్నారు. స్మార్ట్‌ఫోన్లు, ట్యాబ్లెట్లు, కంప్యూటర్లు చిన్న వయసులోనే వారి చేతుల్లోకి చేరుతున్నాయి. సాంకేతికత అనేక అవకాశాలను అందిస్తున్నప్పటికీ, అదే సమయంలో పలు ప్రమాదాలకు కూడా తలుపులు తెరుస్తోంది. ఈ నేపథ్యంలో పిల్లల సైబర్ భద్రత కుటుంబాలు, పాఠశాలలు, సమాజం ముందున్న ఒక కీలక బాధ్యతగా మారింది.

ఇంటర్నెట్‌లో లభించే అపారమైన సమాచారం పిల్లల విజ్ఞానాన్ని పెంచగలదు. అయితే అదే వేదికలో వయస్సుకు అనుకూలం కాని విషయాలు, తప్పుడు సమాచారం, హానికరమైన ప్రచారాలు కూడా ఉంటాయి. సరైన పర్యవేక్షణ లేకుండా పిల్లలు ఈ కంటెంట్ ప్రభావానికి లోనయ్యే ప్రమాదం ఉంది. చిన్న వయసులోనే వారు చూసే విషయాలు వారి ఆలోచనా విధానం, ప్రవర్తన, వ్యక్తిత్వంపై ప్రభావం చూపే అవకాశం ఉంటుంది. అందువల్ల పిల్లలు ఏ వెబ్‌సైట్లు, ఏ అనువర్తనాలు ఉపయోగిస్తున్నారో తల్లిదండ్రులు తెలుసుకోవడం అవసరం. సామాజిక మాధ్యమాల విస్తరణతో పిల్లలు ప్రపంచంతో సులభంగా అనుసంధానమవుతున్నారు. అయితే ఈ అవకాశంతో పాటు సైబర్ వేధింపులు, మోసాలు, వ్యక్తిగత సమాచారం దుర్వినియోగం వంటి సమస్యలు కూడా పెరుగుతున్నాయి. అపరిచితులతో స్నేహాలు, తప్పుడు గుర్తింపులతో జరిగే సంభాషణలు, మోసపూరిత లింకులు పిల్లలను ప్రమాదంలోకి నెట్టే అవకాశం కలిగి ఉంటాయి. చాలాసార్లు పిల్లలు ఈ ప్రమాదాలను గుర్తించలేకపోవడం వల్ల అనుకోని ఇబ్బందుల్లో చిక్కుకుంటారు. అందుకే వారికి సైబర్ ప్రపంచంలోని ముప్పుల గురించి ముందుగానే అవగాహన కల్పించడం అవసరం. తల్లిదండ్రుల పాత్ర ఇక్కడ అత్యంత కీలకంగా మారుతుంది. పిల్లలకు పరికరాలు అందించడం మాత్రమే కాకుండా వాటిని బాధ్యతాయుతంగా ఉపయోగించే విధానాన్ని కూడా నేర్పించాలి. ఇంటర్నెట్‌లో వ్యక్తిగత వివరాలు పంచుకోవద్దని, అపరిచితుల సందేశాలకు స్పందించవద్దని, అనుమానాస్పద లింకులను తెరవవద్దని పిల్లలకు స్పష్టంగా తెలియజేయాలి. పిల్లలతో తరచూ సంభాషిస్తూ వారి ఆన్‌లైన్ అనుభవాల గురించి తెలుసుకోవడం ద్వారా అనేక సమస్యలను ప్రారంభ దశలోనే గుర్తించవచ్చు.

సాంకేతిక నియంత్రణ సాధనాల వినియోగం కూడా అవసరం. తల్లిదండ్రుల పర్యవేక్షణ సౌకర్యాలు, వయస్సుకు అనుగుణమైన కంటెంట్ నియంత్రణ వ్యవస్థలు, సమయ పరిమితులు వంటి సాధనాలు పిల్లల భద్రతకు తోడ్పడతాయి. అయితే కేవలం సాంకేతిక నియంత్రణలపై ఆధారపడటం సరిపోదు. పిల్లల్లో బాధ్యత, స్వీయ నియంత్రణ, జాగ్రత్త అనే విలువలను పెంపొందించడం మరింత ముఖ్యమైనది. విశ్వాసపూర్వక సంబంధం ఉన్నప్పుడు పిల్లలు ఎదుర్కొనే సమస్యలను తల్లిదండ్రులతో పంచుకునే అవకాశం ఎక్కువగా ఉంటుంది. ఆన్‌లైన్ తరగతులు, డిజిటల్ విద్యా వనరులు పిల్లల అభ్యాసానికి ఎంతో ఉపయోగపడుతున్నాయి. అయితే పరికరాల వినియోగం అవసరాన్ని మించి పెరిగితే శారీరక, మానసిక ఆరోగ్యంపై ప్రభావం చూపే అవకాశం ఉంది. ఎక్కువసేపు తెర ముందు గడపడం వల్ల కంటి సమస్యలు, నిద్రలేమి, ఏకాగ్రత లోపం వంటి సమస్యలు తలెత్తవచ్చు. అందువల్ల డిజిటల్ వినియోగానికి సమతుల్యత అవసరం. చదువు, ఆటలు, కుటుంబంతో గడిపే సమయం మధ్య సమన్వయం ఉండేలా తల్లిదండ్రులు మార్గనిర్దేశం చేయాలి.

పాఠశాలలు కూడా ఈ బాధ్యతలో భాగస్వాములు కావాలి. సైబర్ భద్రతపై ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం, విద్యార్థులకు డిజిటల్ నైతిక విలువలను బోధించడం అవసరం. సురక్షిత ఆన్‌లైన్ ప్రవర్తన గురించి చిన్న వయసు నుంచే విద్యార్థులకు తెలియజేస్తే వారు భవిష్యత్తులో మరింత జాగ్రత్తగా వ్యవహరించే అవకాశం ఉంటుంది. కుటుంబం, పాఠశాల, సమాజం కలిసి పనిచేసినప్పుడే పిల్లలకు సురక్షిత డిజిటల్ వాతావరణాన్ని కల్పించగలుగుతాయి. సైబర్ నేరాల రూపాలు రోజురోజుకూ మారుతున్నాయి. మోసపూరిత సందేశాలు, నకిలీ ఖాతాలు, ఆర్థిక మోసాలు, గుర్తింపు దొంగతనం వంటి ప్రమాదాలు మరింత సంక్లిష్టంగా మారుతున్నాయి. ఈ పరిస్థితుల్లో తల్లిదండ్రులు కూడా సాంకేతిక పరిజ్ఞానంపై అవగాహన పెంచుకోవాలి. పిల్లలు ఉపయోగించే వేదికలు, అనువర్తనాలు, కొత్త ధోరణుల గురించి తెలుసుకోవడం ద్వారా వారికి సరైన మార్గదర్శకత్వం అందించవచ్చు.

పిల్లలు డిజిటల్ ప్రపంచానికి దూరంగా ఉండలేరు. భవిష్యత్తు విద్య, ఉపాధి, సామాజిక సంబంధాలు అన్నీ సాంకేతికతతో ముడిపడి ఉన్నాయి. అందువల్ల వారిని భయపెట్టడం కాదు, సురక్షితంగా ఉపయోగించే నైపుణ్యాలను నేర్పించడం ముఖ్యం. బాధ్యతాయుత వినియోగం, జాగ్రత్త, అవగాహన అనే మూడు అంశాలు పిల్లల సైబర్ భద్రతకు బలమైన పునాదులుగా నిలుస్తాయి. డిజిటల్ యుగంలో పిల్లల భద్రత కేవలం సాంకేతిక అంశం మాత్రమే కాదు, అది సామాజిక బాధ్యత కూడా. పిల్లల భవిష్యత్తును రక్షించాలంటే కుటుంబాలు అప్రమత్తంగా ఉండాలి. ప్రేమతో కూడిన పర్యవేక్షణ, నిరంతర సంభాషణ, సరైన మార్గదర్శకత్వం ద్వారా పిల్లలను సైబర్ ప్రమాదాల నుంచి కాపాడవచ్చు. సురక్షితమైన డిజిటల్ వాతావరణాన్ని కల్పించడం ద్వారా జ్ఞానం, సృజనాత్మకత, బాధ్యతతో కూడిన కొత్త తరాన్ని తీర్చిదిద్దడం సాధ్యమవుతుంది.



## జెన్ ప్యాక్ సిఎస్ఆర్ నిధులతో రామంతాపూర్ చిన్న చెరువులో సుందరీకరణ పనులు..!

### తక్షణమే అభివృద్ధి పనులను చేపట్టాలని హైడ్రా కమిషనర్ ఆదేశం.. ఫలించిన పరమేశ్వర్ రెడ్డి కృషి ఫలితం

ఉప్పల్, సెప్టెంబర్ 23: రామంతాపూర్ లోని చిన్న చెరువులోనూ అభివృద్ధి, సుందరీకరణ పనుల విషయంలో ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డి కృషి ఫలించింది. చిన్న చెరువులో అభివృద్ధి, సుందరీకరణ పనులు తక్షణమే ప్రారంభం కానున్నాయి. పరమేశ్వర్ రెడ్డి రామంతాపూర్ కు చెందిన గంగపుత్ర సంఘం ప్రతినిధులతో కలిసి హైడ్రా కమిషనర్ రంగనాథ్ గారిని బుధవారం కలిశారు. గతంలో రామంతాపూర్ చిన్న చెరువు అభివృద్ధికి సరిపడ నిధులను కేటాయించకపోవడం, ఇతర సాంకేతిక కారణాలతో అభివృద్ధి, సుందరీకరణ పనులను చేపట్టలేదని ఈ సందర్భంగా పరమేశ్వర్ రెడ్డి గుర్తు చేశారు. గతంలో ఎదురైన ఇబ్బందులు మళ్లీ పునరావృతం కాకుండా ఉండేందుకు కావాల్సిన ముందస్తు చర్యలు తీసుకోవాలని కోరారు. ఈసారి చెరువు అభివృద్ధికి, సుందరీకరణ పనులకు సరిపడా నిధులను మంజూరు చేయడంతో పాటు సకాలంలో పనులను కూడా చేపట్టాలని కోరారు. పరమేశ్వర్ రెడ్డి వినతిపై హైడ్రా కమిషనర్ రంగనాథ్ గారు సానుకూలంగా స్పందించారు. వెంటనే హబ్సిగూడలోని ఎం.ఎన్.సీ జెన్-ప్యాక్ నిర్వాహకులకు ఫోన్ చేశారు. సామాజిక బాధ్యత నిధుల కింద తక్షణం రూ.2 కోట్ల నిధులు కేటాయించాలని కోరారు. వారి నుంచి సానుకూల స్పందన రావడంతో చెరువులో సుందరీకరణ పనులను వెంటనే చేపట్టాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఇవి మొదటి విడత నిధులేనని, పూర్తి స్థాయిలో అంచనా వేసి మిగతా నిధులను మంజూరు చేయనున్నట్లుగా రంగనాథ్ గారు తెలిపారు. ఇదే కాకుండా పరమేశ్వర్ రెడ్డి కోరిక మేరకు గంగపుత్ర కులస్తులకు రామంతాపూర్ పెద్ద చెరువు వద్ద చేపల దుకాణాలు ఏర్పాటు చేసుకునేలా కూడా అవకాశం కల్పించనున్నట్లుగా హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమం లో డివిజన్ అధ్యక్షులు సందీప్,పూస సత్తన్న, మణి భాస్కర్, రఫిక్, అశోక్, జంపయ్య, అంజయ్య, గంగయ్య, శివ, శ్రీకాంత్ యాదవ్, భాస్కర్, బుల్లెట్ అశోక్, మతీన్, సాయి, సలీమ్, నవీన్ తదితరులు పాల్గొన్నారు.




## బిజెపి నాయకుల సేవా సంకల్ప అభియాన్...

మల్లాపూర్, సెప్టెంబర్ 23: సేవా సంకల్ప అభియాన్ లో భాగంగా 17 సెప్టెంబర్ నుండి అక్టోబర్ 17 వరకు ప్రధాని నరేంద్ర మోడీ 25 సంవత్సరాల పాలనలో ప్రజలకు అందించిన సంక్షేమ పథకాలు, వారు చేసినటువంటి సేవలు గురించి ప్రజలకు తెలియచేసే విధంగా నాయకులు కార్యకర్తలు పార్టీ పరంగా చేయవలసిన కార్యక్రమాల గురించి., బుధవారం ఉప్పల్ నియోజకవర్గానికి సంబంధించిన సేవా సంకల్ప అభియాన్ ముఖ్య నాయకుల సమావేశం మల్లాపూర్ ఎస్.ఎల్.ఎన్.ఎస్ ఫంక్షన్ హాల్ లో అసెంబ్లీ కన్వీనర్ దేవసాని బాలచందర్ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా జిల్లా అధ్యక్షులు గిరివర్ధన్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే, మరియు రాష్ట్ర ఢ జిల్లా నాయకులు, డివిజన్ అధ్యక్షులు, సేవా సంకల్ప అభియాన్ ఇన్-చార్జీలు పాల్గొన్నారు.





## శ్రీవల్లభ గణపతి యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మహా అన్నప్రసాదం

కాప్రా, సెప్టెంబర్ 23: గణేష్ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఏఎస్‌రావునగర్ డివిజన్ శ్రీనగర్ కాలనీలో శ్రీవల్లభ గణపతి యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో బుధవారం మహా అన్నప్రసాద కార్యక్రమాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. గణనాథుని దర్శనానికి వచ్చిన భక్తులతో పాటు స్థానిక ప్రజలు, యువతీ యువకులు పెద్ద సంఖ్యలో కార్యక్రమంలో పాల్గొన్నారు. సుమారు మూడు వేల మంది భక్తులకు అన్నప్రసాదాన్ని అందించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మాజీ కార్పొరేటర్లు కొత్త రామారావు, పజ్జూరి పావని మణిపాల్ రెడ్డి, ఏఎస్‌రావునగర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కేశెట్టి ప్రసాద్, బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు కాసం మహిపాల్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథులు మాట్లాడుతూ గణేష్ నవరాత్రి ఉత్సవాల సందర్భంగా భక్తులకు అన్నప్రసాదం అందించడం అభినందనీయమన్నారు. భక్తి కార్యక్రమాలతో పాటు అన్నదానం వంటి సేవా కార్యక్రమాలు నిర్వహించడం ద్వారా సమాజంలో ఐక్యత, సేవాభావం పెంపొందుతుందని పేర్కొన్నారు. మూడు వేల మంది భక్తులకు అన్నప్రసాదం అందించేలా కార్యక్రమాన్ని నిర్వహించిన శ్రీవల్లభ గణపతి యూత్ అసోసియేషన్ సభ్యులను అభినందించారు. గణనాథుని ఆశీస్సులతో ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు. బీజేపీ నాయకులు మర్రి మోహన్ రెడ్డి, రమేష్ యాదవ్, కనుకుల రజనీకాంత్ రెడ్డి, ఏనుగు సీతారాం రెడ్డి, మల్కా రమాదేవి, కిషోర్ చారి, కృష్ణారెడ్డి, చిత్తారి, బీజేఆర్ కాలనీ అధ్యక్షుడు ఎస్.ఏ. రహీమ్ తదితరులు పాల్గొన్నారు. ఉత్సవ సమితి సభ్యులు శివరామకృష్ణ, పవన్, కమలా పంత్‌తో పాటు శ్రీవల్లభ గణపతి యూత్ సభ్యులు నీరుకొండ సతీష్‌బాబు, రాజశేఖర్ రాజు, రవి, కనకరాజు, సందీప్‌గౌడ్, ఉపేందర్, రాము, జగదీశ్ వర్మ, సుధీర్ రాజు, మురళి రాజు, సురేష్, లోకేష్, లోకేశ్వర్ రాజు, హర్షిత్, దశరథ రాము తదితరులు పాల్గొన్నారు. అన్నప్రసాద కార్యక్రమానికి విశేష స్పందన లభించడంతో శ్రీనగర్ కాలనీలో భక్తుల సందడి నెలకొంది.






# విజయవాడ ఆయుర్వేద కళాశాలలో ఘనంగా 11వ జాతీయ ఆయుర్వేద దినోత్సవ వేడుకలు

**ధన్వంతరి హోమం నిర్వహణ**

**సిసిఆర్ఎసి -- స్పార్క్ స్కాలర్‌షిప్ చెక్కుల పంపిణీ**

**ప్రతిభావంతులైన విద్యార్థులకు అవార్డులు**

విజయవాడ: సెప్టెంబర్ 23, 2026: 11వ జాతీయ ఆయుర్వేద దినోత్సవాన్ని పురస్కరించుకుని విజయవాడ డా.ఎన్.ఆర్.ఎస్. ప్రభుత్వ ఆయుర్వేద కళాశాలలో ఘనంగా వేడుకలు నిర్వహించారు. ప్రజల ఆరోగ్యం, శ్రేయస్సు కోసం మరియు ఆయుర్వేద వైద్య విధాన అభివృద్ధిని ఆకాంక్షిస్తూ శ్రీ ధన్వంతరి హోమాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆయుష్ శాఖ డైరెక్టర్ గోపాలకృష్ణ రొణంకి, అదనపు డైరెక్టర్ డా.పి.సాయి సుధాకర్, డిప్యూటీ డైరెక్టర్ జె.ధనుంజయరా వు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా సిసిఆర్ఎసి -- స్పార్క్ స్కాలర్‌షిప్‌కు ఎంపికైన యూజి విద్యార్థులు, పిజి స్కాలర్లకు ముఖ్య అతిథుల చేతుల మీదు గా చెక్కులు అందజేశారు. అలాగే జాతీయ ఆయుర్వేద దినోత్సవంలో భాగంగా నిర్వహించిన వివిధ పోటీలు, కార్యక్రమాల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు అవార్డులు, బహుమతులు అందజేశారు. ఈ వేడుకలు ఆయుర్వేద విద్య, పరిశోధన, వైద్య సేవలు మరియు ప్రజల్లో ఆయుర్వేదంపై అవగాహన పెంపొందించడంలో డా. ఎన్.ఆర్.ఎస్. ప్రభుత్వ ఆయుర్వేద కళాశాల యొక్క నిబద్ధతను ప్రతిబింబించాయి. ఈ కార్యక్రమాన్ని డా. ఎన్.ఆర్.ఎస్. ప్రభుత్వ ఆయుర్వేద కళాశాల ప్రిన్సిపాల్ డా.టి.బుల్లయ్య, డా. ఏ.ఎల్. ప్రభుత్వ ఆయుర్వేద ఆసుపత్రి మెడికల్ సూపరింటెండెంట్ డా.పి.జగదీష్ ఆధ్వర్యంలో నిర్వహించారు. కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు, పిజి స్కాలర్లు, ఇంటర్న్‌లు, ఆసుపత్రి సిబ్బంది పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.





# పాఠశాల బస్సు డ్రైవర్లు నిబద్ధతతో విధులు నిర్వహించాలి

**విద్యార్థుల భద్రత డ్రైవర్లపై ఉన్న కీలక బాధ్యత**

**డ్రైవర్లు విధిగా యూనిఫామ్ ధరించాలి**

**డ్రైవింగ్ నైపుణ్యంతో పాటు మంచి ప్రవర్తన, నిర్వహణపై అవగాహన కలిగి ఉండాలి**

**.. జిల్లా కలెక్టర్ డాక్టర్ జి.లక్ష్మీశ**

విజయవాడ: సెప్టెంబర్ 23, 2026.: పాఠశాల విద్యార్థులను సురక్షితంగా వారి గమ్యస్థానాలకు చేర్చడంలో పాఠశాల బస్సు డ్రైవర్ల పాత్ర అత్యంత కీలకమని జిల్లా కలెక్టర్ డాక్టర్ జి.లక్ష్మీశ అన్నారు. విద్యార్థుల భద్రతకు అత్యంత ప్రాధాన్యతనిస్తూ డ్రైవర్లు నిబద్ధతతో, బాధ్యతాయుతంగా విధులు నిర్వహించాలని సూచించారు. విజయవాడ బెంజ్ సర్కిల్‌లోని లారీ ఓనర్స్ అసోసియేషన్ హాల్‌లో జిల్లా రవాణా శాఖ ఆధ్వర్యంలో బుధవారం పాఠశాల బస్సు డ్రైవర్లకు డ్రైవింగ్ మెళకువలు, రహదారి భద్రత, విద్యార్థుల సురక్షిత ప్రయాణం తదితర అంశాలపై నిర్వహించిన శిక్షణ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ డాక్టర్ జి.లక్ష్మీశ మాట్లాడుతూ పాఠశాల బస్సు డ్రైవర్లు విధిగా యూనిఫామ్ ధరించాలని తెలిపారు. యూనిఫామ్‌లో ఉన్న డ్రైవర్లను చూడటం ద్వారా విద్యార్థుల తల్లిదండ్రులకు భద్రతపై మరింత నమ్మకం, భరోసా కలుగుతుందని అన్నారు. పాఠశాల బస్సుల్లో ప్రయాణించే విద్యార్థుల భద్రత ప్రధానంగా డ్రైవర్ల బాధ్యతపై ఆధారపడి ఉంటుందని పేర్కొన్నారు. ఈ బాధ్యతను ప్రతి డ్రైవర్ అత్యంత జాగ్రత్తగా, నిబద్ధతతో నిర్వర్తించాలని సూచించారు. డ్రైవర్లు కేవలం డ్రైవింగ్‌లో నైపుణ్యం కలిగి ఉండటం మాత్రమే కాకుండా సహనం, సమయపాలన, మంచి ప్రవర్తన, బాధ్యతాయుత వైఖరి, వాహన నిర్వహణపై అవగాహన కలిగి ఉండాలని కలెక్టర్ సూచించారు. విద్యార్థులను తీసుకెళ్లే సమయంలో రహదారి భద్రతా నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని, వాహనాన్ని అత్యంత అప్రమత్తంగా నడపాలని తెలిపారు. డ్రైవింగ్‌లో ఎప్పటికప్పుడు తాజా మెళకువలను నేర్చుకుంటూ నైపుణ్యాలను మెరుగుపరుచుకోవాలని డ్రైవర్లకు సూచించారు. విద్యార్థుల సురక్షిత రవాణా విషయంలో పాఠశాల యాజమాన్యాలు ప్రత్యేక శ్రద్ధ వహించాలని జిల్లా కలెక్టర్ అన్నారు. పాఠశాల బస్సులు, టాక్సీలు నడిపే డ్రైవర్లకు ఎప్పటికప్పుడు అవసరమైన శిక్షణ, అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. డ్రైవర్లు కూడా మేలైన డ్రైవింగ్ పద్ధతులు, రహదారి భద్రతా చర్యలు, వాహనాల నిర్వహణ, అత్యవసర పరిస్థితుల్లో తీసుకోవాల్సిన జాగ్రత్తలు వంటి అంశాలపై పరస్పరం చర్చించుకుని తమ అనుభవాలను పంచుకోవాలని అన్నారు. విద్యార్థుల సురక్షిత ప్రయాణం కోసం పాఠశాల యాజమాన్యాలు, డ్రైవర్లు, రవాణా శాఖ, సంబంధిత అధికారులు సమన్వయంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ సూచించారు. విద్యార్థుల భద్రతకు సంబంధించి డ్రైవర్లకు అవసరమైన సహాయ సహకారాలను జిల్లా యంత్రాంగం ఎల్లప్పుడూ అందిస్తుందని ఈ సందర్భంగా ఆయన తెలిపారు. జిల్లా రవాణా శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన శిక్షణ కార్యక్రమంలో పాఠశాల బస్సు డ్రైవర్లకు సురక్షిత డ్రైవింగ్ పద్ధతులు, రహదారి భద్రతా నియమాలు, వాహన నిర్వహణ, విద్యార్థుల పట్ల బాధ్యతాయుత ప్రవర్తన తదితర అంశాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా రవాణా శాఖ అధికారి ఎం.పురేంద్ర, మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్, రవాణా శాఖ అధికారులు, సిబ్బంది, పాఠశాల బస్సు, టాక్సీ డ్రైవర్లు తదితరులు పాల్గొన్నారు.

# పెద్దపేట G.P.O.ఏసీబీకి చికొ్కారు

**అమీర్ హుస్సేన్, క్రైమ్ బ్యూరో చీఫ్**

మంచిర్యాల జిల్లా, భీమిని మండలం, పెద్దపేట గ్రామ పంచాయతీకి చెందిన గ్రామ పరిపాలన అధికారి (ఏఓ) శ్రీ దుర్గా ప్రసాద్‌ను ఏసీబీ ఆదిలాబాద్ రేంజ్ యూనిట్ అధికారులు రెడ్-హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. ఫిర్యాదుదారుని పేరు మీద భూమి బదిలీని ధృవీకరించడం మరియు పట్టా పాస్‌బుక్‌లను జారీ చేయడంలో అధికారికంగా అనుకూలంగా వ్యవహరించేందుకు ఆయన మొత్తం రూ. 1,30,000 లంచం డిమాండ్ చేశారు. ఇందులో మొదటి విడతగా రూ. 80,000 చెల్లించాలని, మిగిలిన రూ. 50,000 పని పూర్తయ్యాక ఇవ్వాలని సూచించారు. పెద్దపేట శివారులోని వ్యవసాయ పొలాల వద్ద ఈ లంచం మొత్తంలో మొదటి విడత అయిన రూ. 80,000 తీసుకుంటుండగా ఆయన పట్టుబడ్డారు. ఈ ట్రాప్ (దాడి) సమయంలో, ఏఓ (ఏఓ) తన సహచరుడైన ఏఓ-2 (బిట్టూర్‌పల్లికి చెందిన 33 ఏళ్ల శ్రీ పోతు రాజేందర్)తో కలిసి, ఏఓ-2 యొక్క మోటార్ సైకిల్‌పై అక్కడికి వచ్చారు. ఆ తర్వాత, రూ. 80,000 మొత్తాన్ని ఏఓ-2కు అందజేయాలని ఫిర్యాదుదారునికి సూచించారు. దీని ప్రకారం, ఫిర్యాదుదారు ఆ మొత్తాన్ని ఏఓ-2కు అప్పగించారు. ఏఓ-2 వద్ద నుండి ఆ లంచం సొమ్ము (రూ. 80,000) స్వాధీనం చేసుకున్నారు. ఏఓ-2 చేతులపై నిర్వహించిన రసాయన పరీక్షలో పాజిటివ్ ఫలితం (చేతులు గులాబీ రంగులోకి మారడం) వచ్చింది. ఈ విధంగా, ఏఓ తన అధికారిక హోదాను దుర్వినియోగం చేస్తూ, అధికారికంగా అనుకూలంగా వ్యవహరించేందుకు రూ. 1,30,000 అక్రమ లంచాన్ని డిమాండ్ చేశారు మరియు ఏఓ-2 ద్వారా మొదటి విడతగా రూ. 80,000 స్వీకరించారు. అందువల్ల, ఏఓ మరియు ఏఓ-2లను అరెస్టు చేసి, జ్యుడీషియల్ రిమాండ్ నిమిత్తం కరీంనగర్‌లోని ఎస్పీఈ & ఏసీబీ కేసుల ప్రత్యేక న్యాయమూర్తి ముందు హాజరుపరుస్తున్నారు. ఈ కేసు దర్యాప్తులో ఉంది.





# భారీ వర్షాల నేపథ్యంలో అప్రమత్తంగా ఉండాలి

**కంట్రోల్ రూమ్ నిర్వహణను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్**

**ప్రజల నుంచి అందే ఫిర్యాదులపై తక్షణమే స్పందించి పరిష్కరించాలి**

**లోతట్టు ప్రాంతాలు, వర్షపు నీరు నిలిచే ప్రాంతాలపై ప్రత్యేక దృష్టి సారించాలి**

**అత్యవసర సమాచారాన్ని కంట్రోల్ రూమ్ 9154970454 కి అందించాలి**

విజయవాడ: సెప్టెంబర్ 23, 2026: భారీ వర్షాల నేపథ్యంలో జిల్లాలోని పరిస్థితులను నిరంతరం పర్యవేక్షిస్తూ అధికారులు, సిబ్బంది పూర్తి అప్రమత్తతతో విధులు నిర్వహించాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు జాగ్రత్త చర్యలు చేపట్టాలని, అత్యవసర పరిస్థితుల్లో ప్రజలకు తక్షణ సహాయం అందేలా యంత్రాంగం సమన్వయంతో పనిచేయాలని సూచించారు. భారీ వర్షాల నేపథ్యంలో జిల్లా కలెక్టరేట్‌లో ఏర్పాటు చేసిన కంట్రోల్ రూమ్‌ను జిల్లా కలెక్టర్ బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. కంట్రోల్ రూమ్‌లో విధులు నిర్వహిస్తున్న సిబ్బంది పనితీరును పరిశీలించి, వర్షాల పరిస్థితి, ప్రజల నుంచి ఇప్పటివరకు అందిన ఫిర్యాదులు, వాటిపై అధికారులు తీసుకున్న చర్యల వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఫిర్యాదుల స్వీకరణ, నమోదు, సంబంధిత శాఖలకు సమాచారం చేరవేయడం, వాటిపై తీసుకున్న చర్యలను పర్యవేక్షించడం వంటి అంశాలను కలెక్టర్ పరిశీలించారు. ప్రజల నుంచి వచ్చే ఫిర్యాదులను ఎట్టి పరిస్థితుల్లోనూ నిర్లక్ష్యం చేయకుండా సంబంధిత అధికారులకు వెంటనే చేరవేసి, సకాలంలో పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. కంట్రోల్ రూమ్ నుంచి వైర్లెస్ సెట్ ద్వారా డివిజనల్ స్థాయి అధికారులతో జిల్లా కలెక్టర్ మాట్లాడి, జిల్లాలో నెలకొన్న పరిస్థితులపై వివరాలు తెలుసుకున్నారు. భారీ వర్షాల కారణంగా ఎక్కడైనా సమస్యలు తలెత్తే అవకాశం ఉన్న ప్రాంతాలను ముందుగానే గుర్తించి అవసరమైన చర్యలు చేపట్టాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ప్రతి స్థాయిలో అధికారులు పరస్పరం సమన్వయం చేసుకుంటూ పరిస్థితులను ఎప్పటికప్పుడు సమీక్షించాలని సూచించారు. జిల్లాలో నమోదవుతున్న వర్షపాత వివరాలను ప్రతి రెండు గంటలకు ఒకసారి క్రమం తప్పకుండా నమోదు చేయాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. ఆయా ప్రాంతాల్లో నమోదైన వర్షపాత వివరాలను సంబంధిత అధికారులకు, మీడియా ప్రతినిధులకు ఎప్పటికప్పుడు అందుబాటులో ఉంచాలని సూచించారు. వర్షపాతానికి సంబంధించిన సమాచారంలో ఎలాంటి ఆలస్యం లేకుండా కంట్రోల్ రూమ్ సిబ్బంది సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు. భారీ వర్షాల నేపథ్యంలో లోతట్టు ప్రాంతాలు, వర్షపు నీరు నిలిచే ప్రాంతాలపై ప్రత్యేక దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ సూచించారు. ఆయా ప్రాంతాల్లో పరిస్థితులను నిరంతరం పర్యవేక్షిస్తూ, అవసరమైన చోట ముందస్తు చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. వర్షపు నీటి ప్రవాహం, రహదారుల పరిస్థితి, ప్రజల రాకపోకలకు ఎదురయ్యే ఇబ్బందులను ఎప్పటికప్పుడు గమనిస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని సూచించారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా ముందస్తు జాగ్రత్త చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ స్పష్టం చేశారు. అత్యవసర పరిస్థితులు ఏర్పడినప్పుడు ప్రజలకు తక్షణ సహాయం అందేలా అధికారులు, సిబ్బంది ఎల్లప్పుడూ అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు.

# రహదారి ప్రమాదాలలో క్షతగాత్రులను తక్షణ వైద్యం అందించేలా చర్యలు

ఏలూరు, సెప్టెంబర్, 23 : 'రహ్ వీర్ ' పథకంపై ప్రజలలో విస్తృత అవగాహన కలిగించి రహదారి ప్రమాదాలలో క్షతగాత్రులను తక్షణ వైద్యం అందించేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి అధికారులను ఆదేశించారు. స్థానిక కలెక్టరేట్ గౌతమీ సమావేశపు హాలులో బుధవారం జిల్లా రహదారి భద్రత కమిటీ సమావేశంలో రహదారి భద్రతపై అధికారులతో కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ వెట్రిసెల్వి మాట్లాడుతూ రోడ్డు ప్రమాదంలో గాయపడిన వారి ప్రాణాలను మొదటి గంటలో ఆసుపత్రికి తీసుకువస్తే ప్రాణాలు నిలబెట్టవచ్చని, ఆ సమయంలో బాధితుడిని ప్రమాదం జరిగిన వెంటనే ఆసుపత్రికి చేర్చి కాపాడే వారిని 'రహ్-వీర్' (ఋష్ట్ర-ఎవవతీ) పథకం కింద రూ. 25,000 నగదు బహుమతి మరియు ప్రశంసా పత్రాన్ని అందిస్తామన్నారు. రోడ్డు ప్రమాద బాధితులకు తక్షణ వైద్యం అందేలా చూసి, ప్రాణనష్టాన్ని తగ్గించడం కోసం కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన 'రహ్ వీర్' పథకంపై ప్రజలలో విస్తృత అవగాహన కలిగించి ప్రాణ నష్టాలను తగ్గించేలా చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లాలో ప్రమాదాలు ఎక్కువగా జరిగే 25 బ్లాక్ స్పాట్స్ గుర్తించామని, వాటిలో 23 జాతీయ రహదారిపై, 2 ఆర్ అండ్ బి రోగులు ఉన్నాయన్నారు.



# సికింద్రాబాద్ మెట్రోలో భద్రతా మాక్ డ్రిల్

**సికింద్రాబాద్, సెప్టెంబర్ 23 :**

ప్రయాణికుల భద్రతను మరింత బలోపేతం చేయడం, అత్యవసర పరిస్థితుల్లో స్పందన సామర్థ్యాన్ని అంచనా వేయడం లక్ష్యంగా సికింద్రాబాద్ ఈస్ట్ మెట్రో స్టేషన్‌లో బుధవారం ఉదయం భద్రతా మాక్ డ్రిల్ నిర్వహించారు. భద్రతా సిబ్బంది, పోలీసు అధికారులు, సంబంధిత విభాగాల సమన్వయంతో ఈ విన్యాసం చేపట్టారు. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరిగినా తక్షణ చర్యలు తీసుకునే విధానాలను ఈ సందర్భంగా పరిశీలించారు. మాక్ డ్రిల్‌లో భాగంగా మెట్రో స్టేషన్ ఆవరణతో పాటు పరిసర ప్రాంతాల్లో విస్తృత తనిఖీలు నిర్వహించారు. ప్రయాణికుల రాకపోకలు జరిగే ప్రాంతాలు, ప్రవేశ ద్వారాలు, నిరీక్షణ ప్రదేశాలు, భద్రతా తనిఖీ కేంద్రాలను పరిశీలించి భద్రతా ప్రమాణాలను సమీక్షించారు. అనుమానాస్పద వస్తువులు లేదా పరిస్థితు లను గుర్తించే విధానాలపై సిబ్బందికి సూచనలు అందించారు. అత్యవసర పరిస్థితుల్లో వివిధ శాఖల మధ్య సమన్వయం ఎంత సమర్థంగా ఉందో అంచనా వేసేందుకు ప్రత్యేక చర్యలు చేపట్టారు. ప్రమాదకర పరిస్థితి తలెత్తిన సందర్భంలో ప్రయాణికులను సురక్షిత ప్రాంతాలకు తరలించడం, ప్రాంతాన్ని నియంత్రణలోకి తీసుకోవడం, సహాయక చర్యలు చేపట్టడం వంటి అంశాలపై విన్యాసాలు




నిర్వహించారు. స్పందన సమయాన్ని కూడా అధికారులు పరిశీలించారు. స్టేషన్‌లో అమలవుతున్న భద్రతా ఏర్పాట్లు, సీసీ కెమెరాల పర్యవేక్షణ, భద్రతా తనిఖీ వ్యవస్థల పనితీరును సమీక్షించారు. ప్రయాణికుల భద్రతకు సంబంధించిన అన్ని అంశాలను క్షుణ్ణంగా పరిశీలించి అవసరమైన చోట మెరుగుదల చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు. ప్రజల భద్రత విషయంలో ఎలాంటి రాజీ ఉండబోదని స్పష్టం చేశారు. మెట్రో సేవలను వినియోగించే వేలాది మంది ప్రయాణికుల భద్రతను దృష్టిలో ఉంచుకుని తరచూ ఇలాంటి మాక్ డ్రిల్లులు నిర్వహించడం అవసరమని అధికారులు తెలిపారు. అత్యవసర పరిస్థితులు ఎదురైనప్పుడు సిబ్బంది అప్రమత్తంగా వ్యవహరించేలా శిక్షణ కార్యక్రమాలు కొనసాగుతున్నాయని పేర్కొన్నారు. భద్రతా ప్రమాణాలను మరింత పటిష్టం చేసే దిశగా చర్యలు తీసుకుంటున్నట్లు వెల్లడించారు. ప్రజలు కూడా భద్రతా అంశాలపై అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచించారు. అనుమానాస్పద వస్తువులు, వ్యక్తులు లేదా ఘటనలు గమనించిన వెంటనే భద్రతా సిబ్బందికి సమాచారం ఇవ్వాలని కోరారు. మెట్రో ప్రయాణాన్ని మరింత సురక్షితంగా, సౌకర్యవంతంగా మార్చేందుకు పోలీసు శాఖ, మెట్రో అధికారులు సంయుక్తంగా కృషి చేస్తున్నట్లు తెలిపారు.

# ఇంజనీర్ల సూచనలు ప్రభుత్వానికి అవసరం: మంత్రి

**హైదరాబాద్, సెప్టెంబర్ 23 :**

ఖైరతాబాద్‌లోని విశ్వేశ్వరయ్య ఇంజనీర్స్ భవన్‌లో నిర్వహించిన “ఎల్‌నినో ప్రభావం – సాగునీటిరంగం వ్యవసాయం” సదస్సులో మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రముఖ ఇంజనీర్ స్వర్గీయ గుర్రం కోటిరెడ్డి చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి నివాళులర్పించారు. అనంతరం వారి పేరిట ఏర్పాటు చేసిన అవార్డులను ప్రతిభావంతులకు అందజేశారు. సదస్సులో మాట్లాడుతూ రాష్ట్రంలో నెలకొనే వర్షాభావ పరిస్థితులు, కరువు సవాళ్లను సమర్థవంతంగా ఎదుర్కోవడానికి ఇంజనీరింగ్ నిపుణుల సూచనలు ఎంతో అవసరమని మంత్రి పేర్కొన్నారు. నీటి నిర్వహణ, సాగునీటి ప్రణాళికలు, జల వనరుల వినియోగంలో శాస్త్రీయ దృక్పథంతో పరిష్కారాలను అందించాలని కోరారు. ఎల్‌నినో ప్రభావంతో వ్యవసాయ రంగంపై ఏర్పడే ప్రతికూల పరిస్థితులను ముందుగానే అంచనా వేసి తగిన చర్యలు చేపట్టాల్సిన అవసరం ఉందని మంత్రి తెలిపారు. నీటి వనరుల సంరక్షణ, సమర్థ వినియోగం, ప్రత్యామ్నాయ సాగు విధానాలపై నిపుణులు ప్రభుత్వానికి మార్గనిర్దేశం చేయాలని సూచించారు. దేశ అభివృద్ధిలో ఇంజనీర్ల పాత్ర అత్యంత కీలక



మని కోమటిరెడ్డి వెంకటరెడ్డి అన్నారు. ముఖ్యంగా సాగునీటి రంగం, మౌలిక సదుపాయాల కల్పన, వ్యవసాయాభివృద్ధిలో ఇంజనీర్ల సేవలు ఎంతో విలువైనవని పేర్కొన్నారు. సాంకేతిక పరిజ్ఞానంతో వ్యవసాయ రంగాన్ని మరింత బలోపేతం చేయాల్సిన అవసరం ఉందన్నారు. స్వర్గీయ గుర్రం కోటిరెడ్డి సాగునీటి రంగానికి అందించిన సేవలు చిరస్మరణీయమని మంత్రి కొనియాడారు. ఆయన చూపిన మార్గంలో నేటి ఇంజనీర్లు కూడా సమాజాభివృద్ధికి కృషి చేయాలని సూచించారు. యువ ఇంజనీర్లు పరిశోధనాత్మక దృక్పథంతో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. సదస్సులో ఇంజనీర్లు, వ్యవసాయ నిపుణులు, సాగునీటి రంగ ప్రతినిధులు పాల్గొని ఎల్‌నినో ప్రభావం, నీటి నిర్వహణ, వ్యవసాయ రంగ భవిష్యత్ సవాళ్లపై చర్చించారు. రాష్ట్ర అభివృద్ధి, రైతుల సంక్షేమం కోసం శాస్త్రీయ సూచనలను ప్రభుత్వానికి అందించేందుకు సహకరిస్తామని నిపుణులు తెలిపారు.

# శ్రీరామనవమికల్లా ఆలయ పనులు పూర్తి చేయాలి

**భద్రాచలం, సెప్టెంబర్ 23 :**

భద్రాచలం శ్రీ సీతారామచంద్రస్వామి ఆలయ పునరుద్ధరణ, అభివృద్ధి పనులను రాబోయే శ్రీరామనవమికి ముందే పూర్తి చేయాలని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అధికారులను ఆదేశించారు. భద్రాచలం సబ్ కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆలయ అభివృద్ధి పనుల పురోగతిని పరిశీలించి పలు కీలక సూచనలు చేశారు. నిర్ణీత గడువులోగా పనులు పూర్తి అయ్యేలా సమగ్ర కార్యాచరణతో ముందుకు సాగాలని స్పష్టం చేశారు. సమీక్షలో లిఫ్టులు, స్లాబ్‌లు, రాతి పనులు, రహదారులు, నిర్మాణ సామగ్రి, సిబ్బంది లభ్యత, అదనపు నిధులు, సాంకేతిక సమన్వయం వంటి అంశాలను మంత్రి పరిశీలించారు. ప్రతి పనికి వారంవారీ లక్ష్యాలు నిర్దేశించి నిరంతరం పర్యవేక్షించాలని సూచించారు. ప్రతి మూడు రోజులకు ఒక లిఫ్ట్ పనిని పూర్తి చేసేలా పనుల వేగాన్ని పెంచాలని అధికారులను ఆదేశించారు. అవసరమైన మానవ వనరులు, బూమ్ పంపులు, ఇతర యంత్రాలను వెంటనే అందుబాటులోకి తీసుకురావాలని మంత్రి సూచించారు. రాతి పనులకు ప్రత్యేక ప్రాధాన్యత ఇచ్చి అదనపు సిబ్బందిని కేటాయించాలని తెలిపారు. రోజువారీ లక్ష్యాలను నిర్దేశించి వాటి అమలును క్రమం తప్పకుండా పర్యవేక్షించాలని ఆదేశించారు.



ఆలయ నిర్మాణ పను ల్లో నాణ్యతతో పాటు శాస్త్రోక్త తకు అత్యంత ప్రాధా న్యత ఇవ్వాలని మంత్రి స్పష్టం చేశా రు. ఆగమ శాస్త్రాలు, సంప్ర దాయ నియ మ నిబంధ నలకు అనుగుణంగానే పను లు కొనసా గాలని పేర్కొన్నా రు. భక్తుల విశ్వాసాలకు అనుగుణంగా నిర్మాణ కార్యక్ర మాలు చేపట్టాలని సూచించారు. రాబోయే శ్రీరామ నవమిని లక్ష్యంగా పెట్టుకుని రివర్స్ ప్లానింగ్ రూపొందిం చాలని మంత్రి ఆదేశించారు. 2027 గోదావరి పుష్కరాల నాటికి ఆలయం, మాడ వీధులు, అంతర్గత, బాహ్య ప్రాకా రాలకు సంబంధించిన ప్రధాన పనులను గరిష్ఠ స్థాయిలో పూర్తి చేయాలని పేర్కొన్నారు. భక్తుల రాకపోకలకు అవస రమైన రహదారుల అభివృద్ధికి సుమారు రూ.25 కోట్ల ప్రతిపాదనలను త్వరితగతిన ఆమోదించేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మార్గదర్శకత్వంలో భద్రాచలం ఆలయాన్ని సమగ్రంగా అభివృద్ధి చేసి భక్తులకు మెరుగైన సౌకర్యాలు కల్పించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని మంత్రి తెలిపారు. సమీక్ష సమావేశంలో ప్రజాప్రతినిధులు, జిల్లా అధికారులు, దేవస్థానం అధికారులు, ఇంజనీర్లు, ఆర్కిటెక్టులు, కాంట్రాక్టర్లు పాల్గొని పనుల పురోగతిపై వివరాలు అందించారు.

# సైనియోస్ హెల్త్‌కు హైదరాబాద్‌లో నూతన కేంద్రం

**హైదరాబాద్, సెప్టెంబర్ 23 :**

రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు హైదరాబాద్‌లో సైనియోస్ హెల్త్ నూతన గ్లోబల్ లైఫ్ సైన్సెస్ అండ్ టెక్నాలజీ సెంటర్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ జీవ విజ్ఞాన శాస్త్రం, కృత్రిమ మేధ, డేటా సాంకేతికతల సమన్వయంతో ఆరోగ్య రంగ భవిష్యత్తును నిర్మించడంలో హైదరాబాద్ కీలక కేంద్రంగా ఎదుగుతోందని తెలిపారు. ప్రపంచ స్థాయి సంస్థలు నగరంలో పెట్టుబడులు పెట్టడం తెలంగాణ అభివృద్ధికి నిదర్శనమన్నారు. హైదరాబాద్ జీవ ఔషధాలు, టీకాలు, పరిశోధన, తయారీ రంగాల్లో దశాబ్దాలుగా విశిష్ట స్థానం సంపాదించిందని మంత్రి పేర్కొన్నారు. ప్రస్తుతం ప్రపంచ సంస్థలు ఆధునిక పరిశోధన, క్లినికల్ అభివృద్ధి, డేటా విశ్లేషణ, కృత్రిమ మేధ, సాంకేతిక రంగాలను నగరానికి తీసుకువస్తున్నాయని చెప్పారు. ఆరోగ్య రంగంలో తదుపరి విప్లవానికి హైదరాబాద్ వేదికగా మారుతోందన్నారు.

సైనియోస్ హెల్త్ ఏర్పాటు చేసిన ఈ కేంద్రం సుమారు 1.37 లక్షల చదరపు అడుగుల విస్తీర్ణంలో నిర్మించబడిందని మంత్రి తెలిపారు. ఇది ఆసియాలో సంస్థకు అతిపెద్ద కేంద్రం కాగా ప్రపంచవ్యాప్తంగా మూడవ అతి ఎద్ద కేంద్రంగా నిలుస్తోందన్నారు. క్లినికల్ అభివృద్ధి, జీవ ఔషధ నైపుణ్యం, కృత్రిమ మేధ, డేటా మరియు సాంకేతిక



సామర్థ్యాలను ఒకే వేదికపైకి తీసుకు రావడం ఈ కేంద్రం ప్రత్యేకతగా పేర్కొన్నా రు. ఈ కేంద్రం ద్వారా హైదరాబాద్‌లోని నిపుణులు ప్రపంచవ్యాప్తంగా ఔషధ అభి వృద్ధి కార్యక్రమాలకు మద్దతు అందిం చనున్నారని మంత్రి వివరించారు. సైని యోస్ హెల్త్ చేరికతో ప్రపంచంలోని అగ్రశ్రేణి క్లినికల్ పరిశోధన సంస్థల్లో నాలుగు సంస్థలు హైదరాబాద్‌లో కార్యకలా పాలు నిర్వహిస్తున్నాయని తెలిపారు. దీని వల్ల ప్రపంచ జీవ విజ్ఞాన రంగంలో నగర ప్రాధాన్యం మరింత పెరిగిందన్నారు. హైదరాబాద్‌ను కృత్రిమ మేధ ఆధారిత జీవ విజ్ఞాన రంగానికి ప్రపంచ పరీక్షా వేదికగా తీర్చిదిద్దాలన్నదే ప్రభుత్వ లక్ష్యమని శ్రీధర్ బాబు స్పష్టం చేశారు. పరిశోధన సంస్థలు, పరిశ్రమలు, సాంకేతిక నిపుణులు కలిసి పనిచేసే వాతావరణాన్ని మరింత బలోపేతం చేయనున్నట్లు తెలిపారు. ప్రయోగశాలల నుంచి పరిశ్రమల వరకు పరిశోధన ఫలితాలు వేగంగా చేరే విధానాన్ని ప్రోత్సహిస్తామని పేర్కొన్నారు. సైనియోస్ హెల్త్ సంస్థ హైదరాబాద్‌లో ప్రత్యేక నైపుణ్యాలను అభివృద్ధి చేయడంతో పాటు అధునాతన సాంకేతిక సామర్థ్యాలను విస్తరించాలని మంత్రి ఆకాంక్షించారు. ప్రపంచవ్యాప్తంగా రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించే పరిశోధనలకు హైదరాబాద్ కేంద్రంగా నిలవాలని ఆశాభావం వ్యక్తం చేశారు.



# విద్యుత్ అంశంపై బీఆర్ఎస్‌పై విమర్శలు

**భువనగిరి, సెప్టెంబర్ 23 :**

భువనగిరి లోక్‌సభ సభ్యుడు చామల కిరణ్‌కుమార్‌రెడ్డి బీఆర్ఎస్ పార్టీపై తీవ్ర విమర్శలు చేశారు. విద్యుత్ అంశాన్ని రాజకీయ ప్రయోజనాల కోసం ఉపయోగించుకుంటూ ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నం జరుగుతోందని ఆరోపించారు. విద్యుత్ ఛార్జీలు, రైతుల సమస్యల పేరుతో బీఆర్ఎస్ నాయకులు చేస్తున్న ప్రచారంలో వాస్తవాలు లేవని పేర్కొన్నారు. కేటీఆర్ విద్యుత్ అంశంపై చేస్తున్న వ్యాఖ్యలు చరిత్రకు విరుద్ధంగా ఉన్నాయని అన్నారు. కేసీఆర్ విద్యుత్ ఉద్యమాల పేరుతో చెప్పే విషయాలు వాస్తవాలకు దూరంగా ఉన్నాయని చామల కిరణ్‌కుమార్‌రెడ్డి వ్యాఖ్యానించారు. 2000 సంవత్సరంలో బషీర్‌బాగ్ ఘటన జరిగిన సమయంలో కేసీఆర్ తెలుగుదేశం పార్టీలోనే ఉన్నారని, 2001లో మంత్రి పదవి రాకపోవడం వల్లే పార్టీని వీడారని చెప్పారు. రైతులకు ఉచిత విద్యుత్ అందించిన ఘనత కాంగ్రెస్ పార్టీదేనని పేర్కొన్నారు. ఆ చరిత్రను వక్రీకరించే ప్రయత్నాలు ప్రజలు నమ్మరని అన్నారు. బీఆర్ఎస్ పాలనలో విద్యుత్ సంస్థలు భారీ అప్పుల పాలయ్యాయని ఆరోపించారు. డిస్కంలపై లక్షల కోట్ల రూపాయల ఆర్థిక భారం పడిందని, విద్యుత్ కొనుగోళ్లలో పారదర్శకత లోపించిందని విమర్శించారు. ఛత్తీస్‌గఢ్ నుంచి విద్యుత్ కొనుగోలు ఒప్పందాల్లో అవకతవకలు జరిగాయని, ఇతర రాష్ట్రాల నుంచి తక్కువ ధరకు విద్యుత్ లభించే అవకాశాలు ఉన్నప్పటికీ ఆ దిశగా చర్యలు తీసుకోలేదని ఆరోపించారు. ఈ వ్యవహారాలపై పూర్తి వివరాలు ప్రజలకు తెలియాల్సిన అవసరం ఉందన్నారు. భద్రాద్రి, యాదాద్రి విద్యుత్ ప్రాజెక్టుల నిర్మాణాల్లోనూ భారీ అక్రమాలు జరిగాయని చామల కిరణ్‌కుమార్‌రెడ్డి ఆరోపించారు. భద్రాద్రి థర్మల్ విద్యుత్ కేంద్రంలో సాంకేతిక ఎంపికల కారణంగా ప్రభుత్వానికి నష్టం వాటిల్లిందని అన్నారు. యాదాద్రి ప్రాజెక్టు కాంట్రాక్టుల కేటాయింపులో కూడా పారదర్శకత పాటించలేదని విమర్శించారు. ప్రాజెక్టుల పేరుతో జరిగిన ప్రతి అంశంపై తమ వద్ద పూర్తి సమాచారం ఉందని, అవసరమైతే ప్రజల ముందుకు తీసుకొస్తామని హెచ్చరించారు.

ఎల్‌నినో ప్రభావంపై దేశవ్యాప్తంగా చర్చ జరుగుతున్న సమయంలో రైతులకు సరైన అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందని ఎంపీ పేర్కొన్నారు. వరి పంటలపై మాత్రమే ఆధారపడకుండా ఇతర ప్రత్యామ్నాయ పంటల సాగుపై రైతులు దృష్టి పెట్టేలా ప్రభుత్వం సూచనలు చేస్తోందని చెప్పారు. అయితే బీఆర్ఎస్ మాత్రం రైతులను రెచ్చగొట్టి రాజకీయ లబ్ధి పొందాలని చూస్తోందని ఆరోపించారు. ప్రకృతి పరిస్థితులను రాజకీయ ప్రయోజనాల కోసం వినియోగించడం బాధ్యతారాహిత్యమని అన్నారు. రైతులు, ప్రజలకు నిరంతరాయంగా విద్యుత్ సరఫరా చేయడమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని చామల కిరణ్‌కుమార్‌రెడ్డి తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కారంపై ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తోందని పేర్కొన్నారు.

# భారీ వర్షాలపై కలెక్టర్లకు మంత్రి ఆదేశాలు

**హైదరాబాద్, సెప్టెంబర్ 23 :**

అల్పపీడనం ప్రభావంతో తెలంగాణ రాష్ట్రంలో మరో రెండు రోజుల పాటు భారీ నుంచి అత్యంత భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని భారత వాతావరణ శాఖ హెచ్చరించిన నేప థ్యంలో రాష్ట్ర రెవెన్యూ, విపత్తు నిర్వహణ శాఖ మం త్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి జిల్లా కలెక్టర్లకు కీలక ఆదేశాలు జారీ చేశారు. ముఖ్యంగా రెడ్ అలర్ట్ ప్రకటించిన జిల్లాల్లో అధికారులు అత్యంత అప్రమ త్తంగా ఉండాలని, ఎలాంటి పరిస్థితినైనా ఎదుర్కొ నేందుకు ముందస్తు ఏర్పాట్లు పూర్తి చేయాలని సూచించారు. ప్రజల ప్రాణ, ఆస్తి నష్టాలు జరగ కుండా అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయా లని ఆదేశించారు.



పెద్దపల్లి, జయశంకర్ భూపాలపల్లి, ములుగు, భద్రాద్రి కొత్తగూ డెం, ఖమ్మం, మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ జిల్లాలపై ప్రత్యేక దృష్టి సారిం చాలని మంత్రి స్పష్టం చేశారు. ఈ జిల్లాల్లో భారీ వర్షాలు, వరదల ప్రభావం ఎక్కువ గా ఉండే అవకాశం ఉన్నందున పరిస్థితిని ఎప్పటికప్పుడు సమీక్షించాలని పేర్కొన్నారు. స్థానిక ప్రజాప్రతినిధులు, గ్రామ స్థాయి అధికారులు, రెవెన్యూ, పోలీసు, పంచాయ తీరాజ్ శాఖల సిబ్బందితో సమన్వయం చేసుకుంటూ ముందస్తు చర్యలు చేపట్టాలని సూచించారు. లోతట్టు ప్రాంతాలు, వాగులు, వంకలు, చెరువులు, నదీ పరివాహక ప్రాంతాల్లో నిరంతర పర్యవేక్షణ కొనసాగించాలని మంత్రి ఆదేశించారు. ప్రమాద సూచనలు కనిపించిన వెంటనే ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించేందుకు చర్యలు తీసుకోవాలని చెప్పారు. వరద ముప్పు ఉన్న గ్రామాల్లో తాత్కాలిక ఆశ్రయ కేంద్రాలు సిద్ధంగా ఉంచాలని, తాగునీరు, ఆహారం, వైద్య సేవలు, విద్యుత్ సరఫరా వంటి మౌలిక సదుపాయాలు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రతి జిల్లాలో ఇరవై నాలుగు గంటల పాటు పనిచేసే కంట్రోల్ రూమ్‌లు ఏర్పాటు చేయాలని, టోల్ ఫ్రీ నంబర్లను ప్రజలకు విస్తృతంగా తెలియజేయాలని మంత్రి పేర్కొన్నారు. అత్యవసర పరిస్థితుల్లో ప్రజల నుంచి వచ్చే ఫిర్యాదులు, సహాయం కోసం చేసే విజ్ఞప్తులపై వెంటనే స్పందించే విధంగా ప్రత్యేక బృందాలను సిద్ధంగా ఉంచాలని ఆదేశించారు. విపత్తు నిర్వహణ, అగ్నిమాపక, వైద్య, పోలీసు శాఖలు సమన్వయంతో పనిచేయాలని సూచించారు.

భారీ వర్షాల కారణంగా రహదారులు దెబ్బతినడం, చెట్లు కూలిపోవడం, విద్యుత్ సరఫరాకు అంతరాయం కలగడం వంటి సమస్యలు తలెత్తే అవకాశం ఉన్నందున సంబంధిత శాఖలు ముందుగానే సిద్ధంగా ఉండాలని మంత్రి తెలిపారు. అవసరమైన యంత్రాలు, పంపులు, రక్షణ పరికరాలు, సిబ్బందిని అందుబాటులో ఉంచి అత్యవసర పరిస్థితుల్లో వెంటనే చర్యలు చేపట్టాలని సూచించారు. జాతీయ, రాష్ట్ర విపత్తు స్పందన దళాలతో కూడా నిరంతర సమన్వయం కొనసాగించాలని ఆదేశించారు. ప్రజలు అత్యవసర అవసరాలు ఉంటే తప్ప బయటకు రావద్దని మంత్రి విజ్ఞప్తి చేశారు. వరద ప్రవాహాలు ఉన్న ప్రాంతాలు, వాగులు, చెరువులు, కాలువల వద్దకు వెళ్లకుండా జాగ్రత్తలు పాటించాలని సూచించారు. వాతావరణ శాఖ, జిల్లా యంత్రాంగం, పోలీసు శాఖలు జారీ చేసే హెచ్చరికలు, సూచనలను తప్పనిసరిగా పాటించాలని కోరారు. ప్రజల భద్రతే ప్రభుత్వ ప్రథమ ప్రాధాన్యమని, పరిస్థితిని ఎప్పటికప్పుడు సమీక్షిస్తూ అవసరమైన అన్ని చర్యలు చేపడుతున్నామని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు.



# వైవిధ్య సంస్కృతికి వారసత్వ వేడుక

**డెస్క్, సెప్టెంబర్ 23 :**
దక్షిణాఫ్రికా వారసత్వ దినోత్సవం ప్రతి సంవత్సరం సెప్టెంబర్ 24న నిర్వహించబడే ఒక ముఖ్యమైన జాతీయ దినోత్సవం. దేశంలోని వివిధ జాతులు, భాషలు, సంప్రదాయాలు, సంస్కృతులను గౌరవిస్తూ ఈ రోజును జరుపుకుంటారు. దక్షిణాఫ్రికా ప్రజల సాంస్కృతిక వారసత్వాన్ని గుర్తుచేసుకోవడంతో పాటు భవిష్యత్ తరాలకు ఆ సంపదను అందించాలనే లక్ష్యంతో ఈ దినోత్సవాన్ని నిర్వహిస్తున్నారు. దేశ చరిత్ర, సంప్రదాయాలు, కళలు, జీవన విధానాల పట్ల గౌరవాన్ని పెంపొం దించడంలో ఈ రోజు ప్రత్యేక ప్రాధాన్యం సంతరించుకుంది. దక్షిణాఫ్రికా ప్రపంచం లోనే అత్యంత వైవిధ్యభరితమైన దేశాల్లో ఒకటిగా గుర్తింపు పొందింది. ఇక్కడ అనేక జాతులు, తెగలు, భాషా వర్గాలు కలిసి జీవిస్తున్నాయి. ప్రతి వర్గానికి ప్రత్యేకమైన ఆచారాలు, సంప్రదాయాలు, పండుగలు, కళారూపాలు ఉన్నాయి. ఈ వైవిధ్యమే దేశ సాంస్కృతిక సంపదకు మూలస్తంభంగా నిలుస్తోంది. వారసత్వ దినోత్సవం సందర్భంగా ప్రజలు తమ సంప్రదాయ దుస్తులు ధరించి సాంస్కృతిక కార్యక్రమాల్లో పాల్గొంటారు.



# మాదకదవాల ఉచులో యువభారత

**డెస్, సెపెబర్ 23 :**
దేశలో యువతలో మాదకదవాల వినియోగ ఆదోళనకర సాయిలో పెరుగుతునటు వివిధ నివేదికలు, నేర గణాకాలు సూచిసునాయి. ఒకపుడు మహానగరాలు, అతరాతీయ సరిహదు పాతాలకు మాతమే పరిమితమైన ఈ సమస ఇపుడు చిన పటణాలు, గామీణ పాతాలకు కూడా విసరిసోది. ముఖగా కళాశాలలు, విదాససలను లక్షగా చేసుకుని మాదకదవాల ముఠాలు తమ కారకలాపాలను విసరిసుడట ఆదోళన కలిగిసోది. దేశ భవిషతుగా భావిచే యువత వసనాల బారిన పడట సామాజిక, ఆరిక రగాలపై తీవ పభావ చూపే పమాద ఉదని నిపుణులు హెచరిసునారు. సామాజిక మాధమాల విసరణ, సేహితుల పభావ, సులభగా డబు సపాదిచాలనే ఆశ, మానసిక ఒతిళు వటి కారణాలు యువతను మాదకదవాల వైపు ఆకరిసునాయని విశేషణలు చెబుతునాయి. మొదట సరదాగా పారభమైన అలవాటు కమగా వసనగా మారి జీవితాలను నాశన చేసోది. చదువులు, ఉపాధి, కుటుబ సబధాలు దెబతినడతో పాటు ఆరోగ సమసలు కూడా పెరుగుతునాయి. అనేక సదరాలో యువత నేర కారకలాపాలోకి కూడా నెటబడుతునటు పోలీసు దరాపులో వెలుగులోకి వసోది. మాదకదవాల అకమ రవాణా దేశ భదతకు కూడా సవాలుగా మారుతోది. అతరాతీయ ముఠాలు కొత మారాలను ఉపయోగిచి దేశలోకి మతు పదారాలను తరలిసునాయి.




# ప్రపంచాన్ని అలరిస్తున్న బాలీవుడ్ సినీమా

**ముంబై, సెప్టెంబర్ 23 :**
వరల్డ్ బాలీవుడ్ డే భారతీయ చిత్రసీమ ప్రపంచవ్యాప్తంగా సాధించిన విశిష్ట గుర్తింపును స్మరించుకునే సందర్భంగా జరుపుకుంటారు. భారతదేశంలో రూపొందిన హిందీ చిత్రాలు, సంగీతం, నృత్యాలు, కళాకారుల ప్రతిభ ప్రపంచ ప్రేక్షకులను ఆకట్టుకుంటూ దశాబ్దాలుగా వినోద రంగంలో ప్రత్యేక స్థానాన్ని సంపాదించాయి. బాలీవుడ్ కేవలం ఒక సినీ పరిశ్రమ మాత్రమే కాకుండా భారతీయ సంస్కృతి, సంప్రదాయాలు, భావోద్వేగాలను ప్రపంచానికి పరిచయం చేసే శక్తివంతమైన వేదికగా నిలిచింది. అందుకే ఈ ప్రత్యేక దినం భారతీయ చిత్రసీమ ప్రస్థానాన్ని గుర్తు చేస్తూ కళాకారుల సేవలను గౌరవించే సందర్భంగా మారింది. భారతీయ సినిమాకు వందేళ్లకు పైగా చరిత్ర ఉంది. మౌన చిత్రాల కాలం నుంచి ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో రూపొందుతున్న భారీ చిత్రాల వరకు బాలీవుడ్ అనేక మార్పులను చవిచూసింది. ప్రారంభ దశలో పరిమిత వనరులతో రూపొందిన చిత్రాలు ప్రజల హృదయాలను గెలుచుకోగా, నేడు అత్యాధునిక సాంకేతికతతో ప్రపంచ స్థాయి నిర్మాణాలను అందిస్తోంది. ఈ ప్రయాణంలో ఎన్నో తరాల నటులు, దర్శకులు, రచయితలు, సంగీత దర్శకులు, గాయకులు తమ ముద్ర వేశారు. వారి కృషే బాలీవుడ్‌ను ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు పొందేలా చేసింది. బాలీవుడ్ చిత్రాల ప్రధాన బలం సంగీతం. ఒక చిత్రంలోని పాటలు ప్రేక్షకుల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిపోతాయి. ప్రేమ, దేశభక్తి, స్నేహం, కుటుంబ బంధాలు, జీవిత విలువలు వంటి అంశాలను సంగీతం ద్వారా అద్భుతంగా వ్యక్తీకరించడం భారతీయ చిత్రాల ప్రత్యేకత. ప్రపంచంలోని అనేక దేశాల్లో భారతీయ పాటలకు అభిమానులు ఉన్నారు.

# పాలమూరుకు జలాలపై కర్ణాటక సీఎం కీలక హామీ




**బెంగళూరు, సెప్టెంబర్ 23 :**
అంతర్‌రాష్ట్ర జలాల సమస్యల పరిష్కారం, ఉమ్మడి పాలమూరు జిల్లాలో నెలకొన్న నీటి ఎద్దడిని అధిగమించే లక్ష్యంతో తెలంగాణ ప్రతినిధుల బృందం కర్ణాటకలో కీలక సమావేశం నిర్వహించింది. మంత్రులు వాకిటి శ్రీహరి, జూపల్లి కృష్ణారావు నేతృత్వంలోని బృందం కర్ణాటక ముఖ్యమంత్రి డీకే శివకుమార్‌ను మరోసారి కలిసి ఆల్మట్టి జలాశయం నుంచి జూరాల ప్రాజెక్టుకు నీటిని విడుదల చేయాలని విజ్ఞప్తి చేసింది. ఎల్‌నినో ప్రభావంతో వర్షాభావ పరిస్థితులు నెలకొన్న నేపథ్యంలో పాలమూరు ప్రాంత ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను వివరించింది. సమావేశంలో తెలంగాణ ప్రతినిధులు ఇప్పటికే సమర్పించిన వినతి పత్రాన్ని ప్రస్తావిస్తూ ఉమ్మడి పాలమూరు జిల్లాలో సాగు నీరు, తాగునీటి అవసరాలు అత్యవసరంగా ఉన్నాయని తెలిపారు. ప్రస్తుత పరిస్థితుల్లో రైతులు తీవ్ర ఆందోళనకు గురవుతున్నారని, పంటలు నీటి కొరతతో నష్టపోతున్నాయని వివరించారు. ప్రజల జీవనాధారాన్ని కాపాడేందుకు తక్షణ చర్యలు అవసరమని పేర్కొన్నారు. పాలమూరు జిల్లాలోని చెరువులు, కాలువలు, జలాశయాల్లో నీటి నిల్వలు గణనీయంగా తగ్గిపోయిన విషయాన్ని తెలంగాణ మంత్రులు కర్ణాటక ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లారు. నీటి కొరత కొనసాగితే వ్యవసాయ రంగంతో పాటు గ్రామీణ ప్రాంతాల్లో తాగునీటి సమస్య మరింత తీవ్రమయ్యే ప్రమాదం ఉందని వివరించారు. ఈ పరిస్థితిని మానవతా దృక్పథంతో పరిశీలించాలని కోరారు. సమావేశంలో పాల్గొన్న ఎమ్మెల్యేలు కూడా ప్రజల కష్టాలను వివరించారు. సరిహద్దు ప్రాంతాల్లో నీటి అవసరాలు అధికంగా ఉన్నాయని, తక్షణ ఉపశమనం కోసం ఆల్మట్టి నుంచి జూరాలకు నీటి విడుదల అత్యంత అవసరమని తెలిపారు. రాష్ట్రాల మధ్య సహకార భావనతో సమస్యను పరిష్కరించాలని విజ్ఞప్తి చేశారు. తెలంగాణ ప్రతినిధుల విన్నపంపై కర్ణాటక ముఖ్యమంత్రి డీకే శివకుమార్ సానుకూలంగా స్పందించినట్లు సమాచారం. పాలమూరు ప్రాంత పరిస్థితులను అర్థం చేసుకున్న ఆయన నీటి విడుదల అంశాన్ని అత్యవసరంగా పరిశీలిస్తామని హామీ ఇచ్చారు. రాష్ట్రాల మధ్య సత్సంబంధాలను కొనసాగిస్తూ ప్రజల అవసరాలకు ప్రాధాన్యం ఇవ్వాలని అధికారులకు సూచించినట్లు తెలిసింది. నీటి విడుదలపై వెంటనే చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులను డీకే శివకుమార్ ఆదేశించినట్లు సమావేశం అనంతరం తెలంగాణ ప్రతినిధులు వెల్లడించారు. ఈ నిర్ణయం అమలులోకి వస్తే ఉమ్మడి పాలమూరు జిల్లాలో సాగు, తాగునీటి అవసరాలకు గణనీయమైన ఉపశమనం లభించే అవకాశం ఉందని స్థానిక ప్రజలు, రైతులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

# భారత్-యూరోపియన్ యూనియన్ సహకారంపై చర్చలు

**న్యూఢిల్లీ, సెప్టెంబర్ 23 :**
కేంద్ర భారీ పరిశ్రమలు, ఉక్కు శాఖ మంత్రి హెచ్.డి. కుమారస్వామి యూరోపియన్ పార్లమెంట్ పరిశ్రమ, పరిశోధన, ఇంధన కమిటీ ప్రతినిధి బృందంతో న్యూఢిల్లీలో కీలక సమావేశం నిర్వహించారు. భారత్-యూరోపియన్ యూనియన్ మధ్య పారిశ్రామి కాభివృద్ధి, స్వచ్ఛ ఇంధనం, విద్యుత్ వాహనాల ప్రోత్సాహం, పరిశ్రమల్లో కార్బన్ ఉద్గారాల తగ్గింపు వంటి అంశాలపై విస్తృతంగా చర్చించారు. ఈ సంద ర్భంగా ఇరు పక్షాలు పారిశ్రామిక రంగంలో సాంకేతిక సహకారం, పెట్టుబడుల విస్తరణ, నూతన ఆవిష్కర ణలకు ప్రాధాన్యం ఇవ్వాల్సిన అవసరాన్ని ప్రస్తావిం చాయి. స్వచ్ఛ ఇంధన వినియోగం పెంపు, హరిత సాంకేతికతల అభివృద్ధి ద్వారా సుస్థిర పారిశ్రామిక వృద్ధిని సాధించవచ్చని అభిప్రాయపడ్డాయి. యూరోపియన్ పార్లమెంట్ ప్రతినిధుల పర్యటన భారత్-ఈయూ సంబంధాల్లో కీలక సమయంలో జరుగుతోందని కుమార స్వామి పేర్కొన్నారు. 2026 జనవరిలో జరిగిన 16వ భారత్-యూరోపియన్ యూనియన్ శిఖరాగ్ర సమావేశం అనంతరం ద్వైపాక్షిక సంబంధాలు మరింత బలోపేతం అయ్యాయని తెలిపారు. ఆ సమావేశంలో స్వేచ్ఛా వాణిజ్య ఒప్పంద చర్చలు పూర్తికావడం, సమగ్ర వ్యూహాత్మక కార్యాచరణ ప్రణాళిక ఆమోదం పొందడం ముఖ్యమైన పరిణామాలని వివరించారు.



విద్యుత్ వాహనాల తయారీ, బ్యాటరీ సాంకేతికత, పరిశ్ర మల్లో శక్తి సామర్థ్య పెంపు వంటి రంగాల్లో పరస్పర సహకార అవకాశాలపై కూడా చర్చ జరిగింది. భవిష్యత్తులో ఈ రంగా ల్లో సంయుక్త కార్యక్రమాలు చేపట్టేం దుకు ఇరు పక్షాలు ఆసక్తి వ్యక్తం చేసినట్లు సమాచారం. పరిశ్రమల అభివృద్ధితో పాటు పర్యావరణ పరిరక్షణకు సమాన ప్రాధాన్యం ఇవ్వాలని సమావేశంలో అభిప్రాయం వ్యక్తమైంది. కార్బన్ ఉద్గారాల తగ్గింపు లక్ష్యాల సాధనలో అంతర్జాతీయ సహకారం కీలకమని ప్రతినిధులు పేర్కొన్నారు. సుస్థిర అభివృద్ధి దిశగా భారత్ చేపడుతున్న చర్యలను యూరోపియన్ ప్రతినిధులు అభినం దించినట్లు తెలిసింది. ఈ సమావేశం భారత్-యూరో పియన్ యూనియన్ మధ్య ఆర్థిక, పారిశ్రామిక, సాంకేతిక సహకారాన్ని మరింత బలోపేతం చేసే దిశగా కీలక అడుగుగా భావిస్తున్నారు. భవిష్యత్తులో పెట్టుబడులు, సాంకేతిక భాగస్వామ్యం, హరిత పరిశ్రమల అభివృద్ధికి ఈ చర్చలు కొత్త అవకాశాలను తెరుస్తాయని అధికారులు పేర్కొన్నారు.

# స్వదేశీ గగనతల నౌకాదళ సామర్థ్యానికి బలం

**గోవా, సెప్టెంబర్ 23 :**
భారత తీర రక్షక దళం తన సముద్ర భద్రతా సామర్థ్యాల ను మరింత బలోపేతం చేస్తూ స్వదేశీ సాంకేతికతతో నిర్మించిన ఏసీవీ హెచ్-562 గగనతల వాహనాన్ని గోవాలో సేవల్లోకి ప్రవేశపెట్టింది. ఇది దేశీయంగా రూప కల్పన చేసి నిర్మించిన రెండో ఎయిర్ కుషన్ వాహనం కావడం విశేషం. ఈ చేరికతో తీర రక్షక దళం కార్యాచరణ పరిధి, ప్రతిస్పందన సామర్థ్యం మరింత పెరగనుంది. స్వదే శీ సాంకేతిక పరిజ్ఞానంతో అభివృద్ధి చేసిన ఈ వాహనం తీర ప్రాంతాలు, నదీ ముఖద్వారాలు, బురద ప్రాంతాలు వంటి క్లిష్ట భౌగోళిక పరిస్థితుల్లో కూడా సమర్థంగా పనిచేసే సామర్థ్యాన్ని కలిగి ఉంది. అత్యవసర పరిస్థితుల్లో వేగవంతమైన స్పందన, గస్తీ విధులు, శోధన, రక్షణ కార్యక్రమాల్లో ఇది కీలక పాత్ర పోషించనుంది. ఏసీవీ హెచ్-562 చేరికతో సముద్ర భద్రతా వ్యవస్థ మరింత బలోపేతం అవుతుందని తీర రక్షక దళం అధికారులు తెలి పారు. దేశ సముద్ర సరిహ ద్దుల పర్యవేక్షణ, అక్రమ కార్యక లాపాల నియంత్రణ, విపత్తుల సమయంలో సహా యక చర్యల్లో ఈ వాహనం




ఉపయోగకరంగా ఉంటుందని పేర్కొన్నారు. స్వదేశీ రక్షణ ఉత్పత్తులకు ప్రాధాన్యం ఇస్తూ దేశం ముందుకు సాగుతున్న నేపథ్యంలో ఈ వాహనం ప్రవే శపెట్టడం ఆత్మనిర్భర్ భారత్ కార్యక్రమానికి మరో నిదర్శ నంగా నిలిచింది. దేశీయ పరిశ్రమల సామర్థ్యాన్ని ప్రపం చానికి చాటిచెప్పే దిశగా ఇది కీలక అడుగుగా భావిస్తు న్నారు. రక్షణ రంగంలో స్వావలంబన సాధనకు కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యం ఇస్తోందని అధికారులు తెలిపారు. స్వదేశీ పరిశోధన, రూపకల్పన, తయారీ ద్వారా ఆధునిక రక్షణ వ్యవ స్థలను అభివృద్ధి చేసే ప్రయత్నాలు కొనసాగు తున్నాయని పేర్కొన్నారు. భారత తీర రక్షక దళంలో ఏసీవీ హెచ్-562 చేరికతో దేశ సముద్ర భద్రతా వ్యవస్థ మరింత ఆధు నికంగా, సమర్థవంతంగా మార నుంది. భవిష్యత్ అవసరా లకు అనుగుణంగా సన్నద్ధమైన తీర రక్షక దళ నిర్మాణంలో ఇది ఒక ముఖ్యమైన మైలురా యిగా నిలిచిం దని అధికా రులు వెల్లడించారు.

# రిమ్స్ ఘటనపై కవిత విమర్శలు

**ఆదిలాబాద్, సెప్టెంబర్ 23 :**
ఆదిలాబాద్ రిమ్స్ ఆసుపత్రిలో ఇటీవల జరిగిన అగ్నిప్రమాద ఘటనలో చిన్నారులు మృతి చెందిన నేపథ్యంలో తెలంగాణ రక్షణ సేన చీఫ్ కల్వకుంట్ల కవిత ఆసుపత్రిని సందర్శించారు. ప్రమాదం చోటుచేసుకున్న నవజాత శిశువుల ప్రత్యేక సంరక్షణ విభాగం (ఎస్ఎ న్‌సీయూ)ను పరిశీలించి అధికారుల నుంచి వివరాలు తెలుసుకు న్నారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ ఘటనపై తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా చిన్నారుల మరణాలు అత్యంత బాధాకరమని పేర్కొన్న కవిత, బాధిత కుటుంబాలకు ప్రభుత్వం తక్షణ సహాయం అందించాలని కోరారు. ప్రతి కుటుంబానికి రూ.50 లక్షల ఎక్స్‌గ్రేషియా ప్రకటించాలని డిమాండ్ చేశారు. ఆసు పత్రిలో చోటుచేసుకున్న పరిస్థితులపై సమగ్ర విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని అన్నారు. రిమ్స్ ఆసుపత్రిలో వైద్య సిబ్బంది, నర్సులు, సాంకేతిక సిబ్బంది కొరత ఉందని ఆమె ఆరోపించారు. అవసరమైన స్థాయిలో వైద్యులు, ఇతర సిబ్బంది లేకపోవడం వల్ల సేవలపై ప్రభావం పడుతోందని పేర్కొన్నారు. ఆరోగ్యశ్రీ బకాయిలు, మౌలిక సదుపాయాల సమస్యలు, పరికరాల నిర్వహణలో లోపాలపై కూడా ఆమె ఆందోళన వ్యక్తం చేశారు. ఏజెన్సీ ప్రాంతాల నుంచి రిమ్స్ ఆసుపత్రికి చేరుకునేందుకు సరైన రహదారులు లేకపోవడం వల్ల ప్రజలు ఇబ్బందులు



పడుతున్నారని కవిత అన్నారు. ఆదివాసీ ప్రాంతాల్లో ఆరోగ్య సేవల మెరుగుదలకు ప్రత్యేక చర్యలు అవసరమని పేర్కొన్నారు. పెండింగ్ బిల్లులు విడుదల చేయడంతో పాటు మౌలిక సదుపాయాలను బలోపేతం చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. రాష్ట్రంలోని ఇతర ప్రభుత్వ ఆసు పత్రుల్లోనూ మౌలిక వసతుల పరిస్థితిపై సమగ్ర సమీక్ష అవసరమని ఆమె అభిప్రాయపడ్డారు. ప్రభుత్వ ఆసు పత్రుల్లో భద్రత, పరికరాల నిర్వహణ, అగ్నిమాపక వ్యవ స్థలపై ప్రత్యేక ఆడిట్ నిర్వహిం చాలని సూచించారు. ప్రజల కు నాణ్యమైన వైద్య సేవలు అందించేందుకు ఆరోగ్య రంగానికి మరింత ప్రాధాన్యం ఇవ్వాలని కోరారు. ఆదిలాబాద్ జిల్లాలో శిశువుల మరణాలు, గర్భిణుల ఆరోగ్యం, వైద్య సేవల పరిస్థితిపై అధ్యయనం చేసేందుకు పార్టీ తరఫున ప్రత్యేక కమిటీని ఏర్పాటు చేస్తున్నట్లు కవిత ప్రకటించారు. కమిటీ సమగ్ర నివేదిక సిద్ధంచేసి ప్రభు త్వానికి అందజేస్తుందని తెలిపారు. సమస్యల పరిష్కారం కోసం ప్రజలతో కలిసి పోరాటం కొనసా గిస్తామని, ఆరోగ్య సేవల మెరుగుదల కోసం కృషి చేస్తామని స్పష్టం చేశారు.




# కాలం మారినా మారని జంగాల బ్రతుకులు

## 25 ఏళ్లుగా రోడ్ల పక్కనే జీవనం.. జంగాల కులస్తుల ఆవేదన

కామవరపు కోట, సెప్టెంబర్ 23: కాలం ఆధునికత వైపు పరుగులు పెడుతున్నప్పటికీ వలస జీవులుగా పేరుపొందిన జంగాల కులస్తుల బ్రతుకులు మారటం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కామవరపుకోట మండలం గుంటుపల్లి పంచాయతీ పరిధిలోని జిలకరగూడెం కోదండ రామనగర్ సమీపంలో రోడ్ల పక్కనే 25 ఏళ్లుగా 20 కుటుంబాల వారు జీవనం సాగిస్తున్నారు. కేవలం గుడారాలు మాత్రమే వేసుకుని అందులోనే వారి జీవన విధానాన్ని కొనసాగించడం పట్ల ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వాలు ఎన్ని మారినా జంగాల వారి బ్రతుకులలో మార్పు రావటం లేదని అంటున్నారు. వర్షానికి తడుస్తూ, ఎండకి ఎండుతూ, చలికి వణుకుతూ ఇదే గుడారాలలో పిల్లలతో కలిసి కాపురాలు చేస్తున్నట్లు పేర్కొన్నారు. ఎన్నికల సమయంలో పలు పార్టీల వారు అధికారం వచ్చాక ఇళ్ల స్థలాలు ఇప్పిస్తామని వాగ్దానాలు చేస్తున్నారని, అనంతరం తమ గురించి పట్టించుకునే నాధుడే లేరని జంగాల కులస్తులు వాపోతున్నారు. ప్రస్తుతానికి కోదండ రామనగర్ కాలనీ సమీపంలో ఆర్ అండ్ బి స్థలాలలో గుడారాలు వేసుకుని ఉంటున్నట్లు తెలిపారు. గుంటుపల్లి పంచాయతీ పరిధిలో ఓటర్, ఆధార్, రేషన్ కార్డులు కలిగి ఉన్నామన్నారు. కుల వృత్తికి ఆదరణ లేకపోవడంతో ప్రస్తుత తరుణంలో చిరు వ్యాపారులుగా మారి గ్రామీణ ప్రాంతాలలో తిరుగుతూ స్టీలు సామాన్లు, ఫ్యాన్సీ వస్తువులు, రెడీమేడ్, వస్త్రాలు అమ్మటం వంటి వ్యాపారాలు చేస్తున్నట్లు తెలిపారు. ఊరి చివరన గతంలో కాలనీలో పదిమందికి ఇళ్ల స్థలాలు ఇవ్వటంతో పాటు ఇల్లు కట్టించారని, వారిని ఆసరాగా చేసుకుని తమ కులానికి చెందిన వారందరూ ఒకే చోట గుడారాలు వేసుకుని ఉంటున్నట్లు తెలిపారు. అధికారులు, ప్రజా ప్రతినిధులు స్పందించి పక్కా ఇల్లు నిర్మించి జంగం కులస్తుల జీవితాలలో వెలుగులు నింపాలని ముక్తకంఠంతో కోరుతున్నారు.



## ప్రభుత్వ జూనియర్ కళాశాలను తనిఖీ చేసిన కలెక్టర్

**నారాయణపేట, సెప్టెంబర్ 23 :**

జిల్లా కలెక్టర్ ప్రియాంక నారాయణపేట ప్రభుత్వ జూనియర్ కళాశాలను బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కళాశాలలో విద్యాబోధన, విద్యార్థుల హాజరు, మౌలిక వసతులు, అధ్యాపకుల పనితీరు తదితర అంశాలపై సమగ్రంగా పరిశీలించారు. కళాశాల నిర్వహణకు సంబంధించిన వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. తనిఖీ సందర్భంగా కలెక్టర్ అధ్యాపకులతో సమావేశమై విద్యా కార్యక్రమాల అమలు, తరగతుల నిర్వహణ, విద్యార్థుల హాజరు శాతం, విద్యా ఫలితాలపై వివరాలు సేకరించారు. విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించేందుకు తీసుకుంటున్న చర్యలను తెలుసుకుని అవసరమైన సూచనలు చేశారు. విద్యార్థుల విద్యాభివృద్ధికి మరింత శ్రద్ధ వహించాలని అధ్యాపకులకు సూచించారు. కళాశాలలో తెలుగు, ఇంగ్లిష్, ఉర్దూ మాధ్యమాల్లో తరగతులు నిర్వహిస్తున్నట్లు అధికారులు కలెక్టర్‌కు వివరించారు. అనంతరం తరగతి గదులను సందర్శించిన కలెక్టర్ విద్యార్థులతో నేరుగా మాట్లాడి వారి అభిప్రాయాలను అడిగి తెలుసుకున్నారు.



## ప్రతి అర్హుడికి ఓటు హక్కు కల్పించాలి

**నారాయణపేట, సెప్టెంబర్ 23 :**

ప్రత్యేక సమగ్ర ఓటర్ల జాబితా సవరణ కార్యక్రమం (ఎస్ఐఆర్)లో భాగంగా అర్హత కలిగిన ప్రతి పౌరుడికి ఓటు హక్కు కల్పించేలా చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ ప్రియాంక అధికారులను ఆదేశించారు. ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియను అత్యంత పారదర్శకంగా, కచ్చితత్వంతో నిర్వహించాలని సూచించారు. ప్రతి అర్హుడి పేరు ఓటర్ల జాబితాలో నమోదయ్యేలా బూత్ లెవల్ అధికారులు ప్రత్యేక శ్రద్ధ చూపాలని పేర్కొన్నారు. బుధవారం నారాయణపేట పట్టణంలోని 142, 143 పోలింగ్ స్టేషన్ల పరిధిలో కొనసాగుతున్న బీఎల్‌వోల సర్వేను జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా క్షేత్రస్థాయిలో పరిశీలించారు. సర్వే నిర్వహణ తీరును పరిశీలిస్తూ సంబంధిత అధికారులతో మాట్లాడారు. ఓటర్ల వివరాల సేకరణ, ధృవీకరణ ప్రక్రియపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. సర్వేలో ఎలాంటి నిర్లక్ష్యం లేకుండా నిబంధనల ప్రకారం విధులు నిర్వహించాలని సూచించారు.

## బోడుప్పల్ సర్కిల్‌లో కమిషనర్ విస్తృత తనిఖీలు



**మల్కాజిగిరి, సెప్టెంబర్ 23 :**

మల్కాజిగిరి మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ బోడుప్పల్ సర్కిల్ పరిధిలో విస్తృత స్థాయి క్షేత్రస్థాయి తనిఖీలు నిర్వహించారు. ట్రాఫిక్ నిర్వహణ, పారిశుధ్య వ్యవస్థ, గణేష్ నిమజ్జన ఏర్పాట్లు, పట్టణ సౌందర్యీకరణ పనులను పరిశీలిస్తూ పలు కీలక ఆదేశాలు జారీ చేశారు. పౌర సేవలను మరింత సమర్థవంతంగా అందించడమే లక్ష్యంగా ఈ తనిఖీలు చేపట్టినట్లు అధికారులు తెలిపారు. చెంగిచెర్ల టీ జంక్షన్ వద్ద ఉచిత ఎడమ మలుపు మార్గాన్ని పరిశీలించిన కమిషనర్, రహదారి విస్తరణకు అడ్డంకిగా ఉన్న ఆక్రమణలను తొలగించాలని అధికారులను ఆదేశించారు. ట్రాఫిక్ సిగ్నల్ పనితీరును సమీక్షించి, పూర్తిస్థాయిలో పనిచేసేలా చర్యలు తీసుకోవాలని లేదా అవసరం లేనిపక్షంలో తొలగించాలని సూచించారు. ట్రాఫిక్ రద్దీ తగ్గించేందుకు తగిన చర్యలు చేపట్టాలని పేర్కొన్నారు. చింతల చెరువు కృత్రిమ నిమజ్జన కేంద్రాన్ని సందర్శించిన కమిషనర్, గణేష్ నిమజ్జనాల కోసం చేపట్టిన ఏర్పాట్లను పరిశీలించారు. పది రోజుల ఉత్సవాల కాలంలో నిమజ్జనం చేసిన విగ్రహాల సంఖ్యపై అధికారుల నుంచి వివరాలు తెలుసుకున్నారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా నిర్వహణ చేపట్టిన తీరును సమీక్షించారు. భగత్‌సింగ్ కాలనీ రహదారిలో పారిశుధ్య నిర్వహణపై ప్రత్యేక దృష్టి సారించారు. స్వచ్ఛ ఆటో డ్రైవర్ల హాజరు నమోదును పరిశీలించి, క్షేత్రస్థాయిలో విధులు నిర్వహిస్తున్న ప్రాంతంలోనే హాజరు నమోదు చేయాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు. పారిశుధ్య సేవల్లో బాధ్యతాయుత విధానాన్ని అమలు చేయాలని సూచించారు. పీర్జాదిగూడ పెద్ద చెరువు వద్ద నిమజ్జన ఏర్పాట్లను సమీక్షించిన కమిషనర్, ఉత్సవాల కాలంలో జరిగిన మొత్తం నిమజ్జనాలపై సమాచారం సేకరించారు. చెరువు వద్ద ఉన్న పొడవైన రిటైనింగ్ గోడపై కళాత్మక గోడచిత్రాలు రూపొందించేలా చర్యలు చేపట్టాలని డిప్యూటీ కమిషనర్‌ను ఆదేశించారు. దీనివల్ల ప్రాంత సౌందర్యం మరింత మెరుగుపడుతుందని అభిప్రాయపడ్డారు. పౌరులకు మెరుగైన ట్రాఫిక్ సౌకర్యాలు, పరిశుభ్రమైన పరిసరాలు, సురక్షితమైన ఉత్సవ నిర్వహణ, ఆకర్షణీయమైన ప్రజా ప్రదేశాలు అందించడమే లక్ష్యంగా అధికారులు పనిచేయాలని కమిషనర్ స్పష్టం చేశారు. క్షేత్రస్థాయి పర్యవేక్షణ, తక్షణ నిర్ణయాలు, ప్రత్యక్ష చర్యల ద్వారా పౌర సేవలను మరింత సమర్థవంతంగా అమలు చేస్తామని తెలిపారు.

## గురుపూజోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహణ

**పటాన్చెరు, సెప్టెంబర్ 23 :**



పటాన్చెరు నియోజకవర్గంలో ప్రైవేట్ పాఠశాలల గురుపూజోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. స్థానిక ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి ఆధ్వర్యంలో జీఎంఆర్ కన్వెన్షన్ సెంటర్‌లో జరిగిన ఈ కార్యక్రమంలో నియోజకవర్గ పరిధి లోని వివిధ ప్రైవేట్ పాఠశాలలకు చెందిన ఉపాధ్యాయులు, విద్యాసంస్థల ప్రతినిధులు, ప్రజాప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. విద్యారంగంలో విశిష్ట సేవలు అందించిన ఉపాధ్యాయులను సన్మానిస్తూ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వివిధ ప్రైవేట్ పాఠశాలల నుంచి ఎంపికైన 200 మంది ఉత్తమ ఉపాధ్యాయులను ఘనంగా సత్కరించారు. శాలువాలు, ప్రశంసాపత్రాలు అందజేసి వారి సేవలను కొనియాడారు. ఉపాధ్యాయులు సమాజ నిర్మాణంలో కీలక పాత్ర పోషిస్తున్నారని, వారి కృషి వల్లే విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను సాధించగలుగుతున్నారని పలువురు వక్తలు పేర్కొన్నారు. అనంతరం నిర్వహించిన సమావేశంలో ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి మాట్లాడుతూ ఒక దేశ భవిష్యత్తు తరగతి గదుల్లోనే రూపుదిద్దుకుంటుందని అన్నారు. ప్రతి విద్యార్థిని ఉత్తమ పౌరుడిగా తీర్చిదిద్దే బాధ్యత ఉపాధ్యాయులపై ఉందని పేర్కొన్నారు. చదువుతో పాటు నైతిక విలువలు, సామాజిక బాధ్యతలు, కుటుంబ బంధాల ప్రాముఖ్యతను విద్యార్థులకు తెలియజేయాల్సిన అవసరం ఉందన్నారు. గత 25 సంవత్సరాలుగా గురుపూజోత్సవ వేడుకలను నిర్వహిస్తూ ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల ఉపాధ్యాయులను సన్మానించడం తనకు గర్వకారణమని ఎమ్మెల్యే తెలిపారు. ప్రభుత్వ, ప్రైవేట్ అనే తేడా లేకుండా విద్యార్థుల భవిష్యత్తు కోసం కృషి చేస్తున్న ప్రతి ఉపాధ్యాయుడి సేవలు ప్రశంసనీయమని అన్నారు. కార్పొరేట్ విద్యాసంస్థల నుంచి పోటీ ఉన్నప్పటికీ ప్రైవేట్ పాఠశాలలు మంచి ఫలితాలు సాధించడం అభినందనీయమని పేర్కొన్నారు.



## కేపీహెచ్‌బీ-వేవ్‌రాక్‌కు ప్రత్యేక బస్సు మార్గం

**హైదరాబాద్, సెప్టెంబర్ 23 :**

హైదరాబాద్‌లో పెరుగుతున్న ట్రాఫిక్ రద్దీని తగ్గించడంతో పాటు ప్రజా రవాణాను మరింత సమర్థవంతంగా మార్చేందుకు కేపీహెచ్‌బీ నుంచి వేవ్‌రాక్ వరకు ప్రత్యేక బస్సు మార్గం ఏర్పాటు చేసే అవకాశాలను అధికారులు పరిశీలిస్తున్నారు. ఈ మేరకు రవాణా శాఖ, టీజీఎస్ఆర్టీసీ అధికారులతో జరిగిన చర్చలకు కొనసాగింపుగా బుధవారం ప్రత్యేక ట్రయల్ రన్ నిర్వహించారు. రద్దీ సమయాల్లో బస్సుల వేగవంతమైన రాకపోకలకు అనుకూల పరిస్థితులు ఉన్నాయా అనే అంశాన్ని అధ్యయనం చేశారు. ఈ ట్రయల్ రన్‌లో టీజీఎస్ఆర్టీసీ బస్సులు, ఐటీ సంస్థల ఉద్యోగుల బస్సులకు ప్రత్యేక లేన్ కేటాయించే ప్రతిపాదనపై దృష్టి సారించారు. ప్రయాణ సమయంలో అవసరమైన చోట్ల మాత్రమే ఆగే విధంగా మార్గాన్ని రూపొందిస్తే ప్రయాణ సమయం ఎంతవరకు తగ్గుతుందో పరిశీలించారు. ముఖ్యంగా ఐటీ ఉద్యోగులు అధిక సంఖ్యలో ప్రయాణించే మార్గాల్లో ప్రజా రవాణా వినియోగాన్ని పెంచే అవకాశాలను అంచనా వేశారు. రోడ్డు నిర్మాణం, నగర ప్రణాళిక రంగ నిపుణులు ఈ పరిశీలనలో పాల్గొన్నారు. మార్గంలోని రహదారుల వెడల్పు, వాహనాల రద్దీ, ట్రాఫిక్ ప్రవాహం, కూడళ్ల వద్ద పరిస్థితులు, బస్సుల కదలికలపై సమగ్ర అధ్యయనం నిర్వహించారు. ప్రత్యేక లేన్ అమలుతో సాధారణ వాహనాలపై ఎలాంటి ప్రభావం ఉంటుందో కూడా పరిశీలించారు. జేఎన్‌టీయూ నుంచి బయోడైవర్సిటీ జంక్షన్ వరకు ఉన్న ప్రధాన కారిడార్‌లో ట్రాఫిక్ సమస్యలు అధికంగా ఉండటంతో ఈ ప్రాంతంపై ప్రత్యేక దృష్టి పెట్టారు. ఉదయం, సాయంత్రం రద్దీ సమయాల్లో ట్రాఫిక్ ఒత్తిడిని తగ్గించేందుకు తీసుకోవాల్సిన చర్యలపై నిపుణులు సూచనలు అందించారు. సిగ్నల్ నిర్వహణ, వాహనాల మళ్లింపు, ప్రజా రవాణా ప్రోత్సాహంపై కూడా చర్చించారు. ఈ ట్రయల్ రన్‌లో సైబరాబాద్ ట్రాఫిక్ జాయింట్ కమిషనర్ సున్‌ప్రీత్ సింగ్, ట్రాఫిక్ డీసీపీ శేషాద్రిని రెడ్డి, టీజీఎస్ఆర్టీసీ ఈడీ శ్రీధర్, ఎస్‌సీఎస్‌సీ సీఈఓ నవేద్ ఆలం ఖాన్ తదితర అధికారులు పాల్గొన్నారు. సంబంధిత శాఖల ప్రతినిధులు క్షేత్రస్థాయిలో పరిస్థితులను పరిశీలించి తమ అభిప్రాయాలను వెల్లడించారు. ప్రత్యేక బస్సు మార్గం అమలు సాధ్యాసాధ్యాలపై ట్రయల్ రన్ నివేదిక ఆధారంగా తదుపరి నిర్ణయాలు తీసుకునే అవకాశం ఉంది. ఈ ప్రతిపాదన అమలైతే ప్రజా రవాణా వేగవంతం కావడంతో పాటు రద్దీ సమయాల్లో ట్రాఫిక్ ఒత్తిడి తగ్గి నగర ప్రయాణ వ్యవస్థ మరింత సమర్థవంతంగా మారుతుందని అధికారులు భావిస్తున్నారు.

# కుటుంబానికే నిషా ప్రాధాన్యత



హైదరాబాద్, సెప్టెంబరు 23 : సినీ పరిశ్రమలో వారసత్వంగా అడుగుపెట్టి తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న నటీనటులలో నిషా అగర్వాల్ ఒకరు. స్టార్ కథానాయిక కాజల్ అగర్వాల్ సోదరిగా చిత్రసీమలోకి అడుగుపెట్టిన ఆమె, తక్కువ సమయంలోనే తన అందం, అభినయంతో ప్రేక్షకులను అలరించారు. 2010లో వరుణ్ సందేశ్ సరసన 'ఏమైంది ఈ వేళ' చిత్రంతో తెలుగు తెరకు పరిచయమై తొలి సినిమాతోనే మంచి విజయాన్ని అందుకున్నారు. ఆ తర్వాత 'సోలో', 'సుకుమారుడు', 'డీకే బోస్' వంటి చిత్రాలలో నటించి తెలుగు, తమిళ, మలయాళ భాషల్లో గుర్తింపు తెచ్చుకున్నారు. అయితే కెరీర్ ఊపందుకుంటున్న సమయంలోనే వివాహ బంధంలోకి అడుగుపెట్టిన నిషా, ఆ తర్వాత మాతృత్వానికి ప్రాధాన్యతనిస్తూ నటనకు పూర్తిస్థాయిలో స్వస్తి చెప్పారు. అక్క కాజల్ అగర్వాల్ ఇప్పటికీ వరుస సినిమాలతో బిజీగా ఉన్నప్పటికీ, నిషా మాత్రం కుటుంబ జీవితానికే మొగ్గు చూపారు. వెండితెరకు దూరమైనప్పటికీ, సోషల్ మీడియా వేదికగా నిరంతరం అభిమానులతో ముచ్చటిస్తూ తన విశేష క్రేజ్‌ను కొనసాగిస్తున్నారు.

# మూడేళ్ల పాటు ఒకే రకమైన..

## సదా భావోద్వేగ వ్యాఖ్యలు



హైదరాబాద్, సెప్టెంబరు 23 : 'జయం' చిత్రంతో తెలుగు ప్రేక్షకుల మనసుల్లో సుస్థిర స్థానం సంపాదించుకున్న కథానాయిక సదా, తన సినీ ప్రయాణంలోని ఒడుదొడుకులు మరియు బుల్లితెర ప్రదర్శనల గురించి పలు ఆసక్తికర విషయాలను వెల్లడించారు. ఇటీవల ఇచ్చిన ఒక ఇంటర్వ్యూలో మాట్లాడిన ఆమె, సినీ పరిశ్రమలో సరైన మార్గదర్శకత్వం లేకపోవడం వల్ల కొన్ని అవకాశాలను కోల్పోవాల్సి వచ్చిందని ఆవేదన వ్యక్తం చేశారు. నితిన్ నటించిన చిత్రంలో 'రాను రాను అంటుందో చిన్నదో' పునర్నిర్మిత గీతం కోసం తనను సంప్రదించడానికి నిర్మాతలు ప్రయత్నించినట్లు తెలిసినప్పటికీ, ఆ వార్త తన వరకు రాలేదని, మధ్యలో ఆఫర్లను ఎవరు అడ్డుకుంటున్నారో అర్థం కావడం లేదని స్పష్టం చేశారు. 'ఢీ' నృత్య ప్రదర్శనకు వరుసగా మూడేళ్ల పాటు న్యాయనిర్ణేతగా వ్యవహరించిన తర్వాత ఒకే రకమైన శైలి అనిపించడంతోనే విరామం తీసుకున్నానని ఆమె తెలిపారు. తమిళంలో చేసిన 'టార్చ్ లైట్' చిత్రంలో మహిళా ప్రాధాన్యత ఉన్న కథ కావడంతోనే సాహసంతో ఆ పాత్ర చేశానని, అయితే ప్రేక్షకులు దాన్ని కథగా కాకుండా తన పాత్రను ప్రశ్నించడం దిగ్భ్రాంతికి గురిచేసిందని పేర్కొన్నారు. సినిమాలకు దూరమైనప్పటికీ ప్రేక్షకులు చూపుతున్న ఆదరణ పట్ల ఆమె కృతజ్ఞతలు తెలిపారు.



# టాలీవుడ్ రీ-ఎంట్రీపై మలయాళ భామ కళ్యాణి ప్రియదర్శన్ చూపు

హైదరాబాద్, సెప్టెంబరు 23 : తక్కువ సినిమాలతోనే తెలుగు ప్రేక్షకుల్లో ప్రత్యేక స్థానాన్ని సంపాదించుకున్న మలయాళ నటి కళ్యాణి ప్రియదర్శన్, సరైన కథ లభిస్తే టాలీవుడ్‌లోకి మళ్లీ రీ-ఎంట్రీ ఇచ్చేందుకు సిద్ధంగా ఉన్నట్లు సమాచారం. ప్రముఖ దర్శకుడు ప్రియదర్శన్ కుమార్తెగా చిత్రసీమలోకి అడుగుపెట్టిన ఆమె, తన సహజసిద్ధమైన నటనతో తెలుగు యూత్‌లో విశేషమైన అభిమాన గణాన్ని సంపాదించుకున్నారు. అక్కినేని అఖిల్ కథానాయకుడిగా నటించిన 'హలో' చిత్రంతో తెలుగు తెరకు పరిచయమైన కళ్యాణి, తొలి సినిమాతోనే మంచి గుర్తింపు పొందారు. ఆ తర్వాత సాయి ధరమ్ తేజ్‌తో నటించిన 'చిత్రలహరి' బాక్సాఫీస్ వద్ద విజయం సాధించగా, శర్వానంద్ సరసన చేసిన 'రణరంగం' ఆశించిన విజయాన్ని అందించలేకపోయింది. టాలీవుడ్‌లో కేవలం మూడు సినిమాలు మాత్రమే చేసినప్పటికీ, ఆమె పాత్రలకు ప్రేక్షకుల నుంచి మంచి ప్రశంసలు లభించాయి. ప్రస్తుతం మలయాళంలో వరుస విజయాలతో దూసుకుపోతున్న ఈ కథానాయిక, స్క్రిప్ట్ ప్రాధాన్యత ఉన్న మంచి పాత్ర లభిస్తే తెలుగులో మళ్లీ అలరించేందుకు ఆసక్తి చూపుతున్నారు. సోషల్ మీడియాలో నిరంతరం క్రియాశీలకంగా ఉంటూ అభిమానులకు చేరువగా ఉండే కళ్యాణి, త్వరలోనే ఒక మంచి ప్రాజెక్ట్‌తో తెలుగు ప్రేక్షకుల ముందుకు రానున్నట్లు సినీ వర్గాలు భావిస్తున్నాయి.

# మైత్రీ థియేటర్లలో సర్వపిండి

హైదరాబాద్, సెప్టెంబరు 23 : తెలంగాణ సంస్కృతి, సాంప్రదాయ పల్లె రుచులకు పెద్దపీట వేస్తూ ప్రముఖ నిర్మాణ సంస్థ 'మైత్రీ థియేటర్స్' ఒక వినూత్న నిర్ణయం తీసుకుంది. ఇకపై థియేటర్లలో కేవలం సినిమాలను ఆస్వాదించడమే కాకుండా, అచ్చమైన తెలంగాణ పిండివంటలను రుచి చూసే సరికొత్త అనుభూతిని ప్రేక్షకులకు అందించేందుకు సిద్ధమైంది. ఇందులో భాగంగా తెలంగాణ ప్రజలు ఎంతో ఇష్టపడే సాంప్రదాయ వంటకం 'సర్వపిండి'ని తమ మైత్రీ విమల్ మరియు మైత్రీ శివగంగ థియేటర్లలో ప్రత్యేకంగా అందుబాటులోకి తెస్తున్నట్లు యాజమాన్యం అధికారికంగా ప్రకటించింది.'బామ్మాస్టోరీస్' భాగస్వామ్యంతో ప్రత్యేక అనుభూతి ఈ గురువారం ప్రేక్షకుల ముందుకు రానున్న నేచురల్ స్టార్ నాని భారీ చిత్రం 'ది ప్యారడైజ్' ప్రదర్శన సమయంలో, ఇంటర్వెల్ బ్రేక్‌లో ఈ సర్వపిండిని ప్రత్యేక ఆకర్షణగా విక్రయించనున్నారు. సోషల్ మీడియాలో ఎంతో ఆదరణ పొందిన 'బామ్మాస్టోరీస్'కు చెందిన 77 ఏళ్ల బామ్మ ప్రతిభను గు గుర్తించి ఈ కార్యక్రమాన్ని చేపడుతున్నారు. ఒక చిన్న టిఫిన్ సెంటర్ స్థాయి నుంచి ప్రారంభమైన ఆమె చేతివంట ప్రయాణం, ఇప్పుడు బిగ్ స్క్రీన్ థియేటర్లలో ప్రదర్శితమయ్యే స్థాయికి చేరడం విశేషం. సినిమా చూస్తూ స్వచ్ఛమైన తెలంగాణ రుచులను ఆస్వాదించే ఈ సరికొత్త ప్రయోగం సినీ ప్రియులను విశేషంగా ఆకట్టుకుంటోంది.



# కూచిపూడితో మెప్పించిన డింపుల్..

టాలీవుడ్ అందాల భామ డింపుల్ హయాతి తిరుమలలోని నాద నీరాజనం వేదికపై అద్భుతమైన కూచిపూడి నృత్య ప్రదర్శన చేసి భక్తులను, ప్రేక్షకులను ఆకట్టుకున్నారు. తిరుమల శ్రీవారి సాలకట్ల బ్రహ్మోత్సవాల సందర్భంగా నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. ఎరుపు, గోల్డ్ కలర్ సిల్క్ చీర కట్టి, సంప్రదాయ వస్త్రధారణలో భక్తిశ్రద్ధలతో ఆమె ప్రదర్శించిన కూచిపూడి నాట్యం అందరినీ మంత్రముగ్ధులను చేసింది.ఆ వీడియో సోషల్ మీడియాలో వైరల్ అవుతుంది. శ్రీవారి బ్రహ్మోత్సవాల పవిత్ర సమయంలో డింపుల్ హయాతి నాద నీరాజనం వేదికపై కూచిపూడి నాట్యం చేయడం విశేషం. సంప్రదాయబద్ధమైన నృత్య భంగిమలు, చక్కటి ముఖకవళికలతో ఆమె చేసిన ప్రదర్శన భక్తులకు కనులవిందుగా నిలిచింది. ఇక నృత్య ప్రదర్శనకు ముందు రోజు ఆమె తిరుమల శ్రీవారిని దర్శించుకుని ఆశీస్సులు అందుకున్నారు. ఇన్నాళ్లూ సినిమాల్లో గ్లామరస్ పాత్రల్లో అలరించిన డింపుల్ హయాతిలో ఈ స్థాయి సంప్రదాయ నాట్య ప్రతిభ కూడా ఉందా అని నెటిజన్లు ఆశ్చర్యపోతున్నారు. ఇక సోషల్ మీడియాలో ఆమె డ్యాన్స్ వీడియోలు చూసిన అభిమానులు "డింపుల్ గారు చాలా అందంగా, అద్భుతంగా నాట్యం చేశారు" .




Apublished by **KALIDINDI SUMALATHA**, 1-7-750/1-3, F 103, SRUTHI SADAN APTS ST PIOUS SCHOOL ROAD, RAMNAGAR, HYDERABAD, TELANGANA - 500020. on behalf of RS USAR PUBLICATIONS, 1ST FLOOR, H.NO. 59-5-7, PALLAVI APARTMENTS, ITI COLLEGE ROAD, OPP MRF SHOW ROOM, VIJAYAWADA, N T R, ANDHRA PRADESH - 520008 edited by **RAGHURAMA RAJU KALIDINDI** and printed by **KALIDINDI SUMALATHA** at KING DIGITAL OFFSET PRINTERS, 24 11/2-14, LANKAVARI VEEDHI, BHAVAJIPETA 4TH LINE, MAHALAKSHMIGUDI NEAR, VIJAYAWADA, KRISHNA, ANDHRA PRADESH - 520003. PRGI NO: APTEL/26/A7657, Email: rsusarp@myyahoo.com, 9849350555, 9515121467